# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:72 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు గురువారం,అక్టోబర్,15, 2026 పేజీలు:12 వెల:10రూ/-


## నవంబర్ 3లోగా పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తాం

| లోకేశ్

**అమరావతి:** ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని.. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.

## "కేసీఆర్ కో అంటే కోల్‌బెల్ట్ మట్నత్తం కదిలింది"

| కేటీఆర్



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** సింగరేణిని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. వాటాలు కుదరక నైనీ టెండర్లను రద్దు చేశారని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన' కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని ఈమేరకు ప్రసంగించారు."సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని అడ్డుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. తద్వారా ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయన్నారు. వాటాలు కుదరక కుంభకోణాలను వారే బయటపెట్టుకుంటు న్నారు. సైట్ విజిట్ సర్టిఫికేట్ రూల్ పేరిట రూ.10 వేల కోట్ల స్కామ్ జరిగింది. సోలార్, జిలెటిన్ స్టిక్స్‌తోపాటు మరో నాలుగైదు కుంభకోణాలు జరిగాయి.ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం. సింగరేణి కార్మికుల జీవితాలను ఆగం చేస్తున్నారని విచారణ కోరాం. సింగరేణిలో చోరీ జరిగింది.. నువ్వే పట్టుకోవాలని ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఒకరికొకరు కాపాడుకుని.. కమీషన్లు పంచుకునేందుకు సింగరేణిని కొల్లగొడుతున్నారు" కేటీఆర్ ఆరోపించారు.

## హిజాబ్‌పై ఆంక్షలు



మిగతాది 2లో

# బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు**

| నవరాత్రి ఉత్సవాల సందర్భంగా

**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర



మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు.



## మూసీపై ఐకానిక్ స్టీల్ బ్రిడ్జ్

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** మూసీ నదికి పూర్వవైభవం తీసుకురావడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మెగా మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రాజెక్ట్ మొదటి విడత 19.05 కి.మీ. అభివృద్ధి పనుల కోసం గ్లోబల్ టెండర్లను ఆహ్వా?వనిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. నది పరివాహక ప్రాంతాన్ని రెండు ప్రధాన జోన్లుగా విభజించి పనులను చేపట్టనున్నారు. రెండు ప్యాకేజీలకు సంబంధించి ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ (ఈపీసీ) ప్రాతిపదికన డిజైన్ బిల్ట్ కాంట్రాక్ట్‌తో పాటు ఐదేళ్ల పాటు సమగ్ర నిర్వహణ బాధ్యతలను కూడా

మిగతాది 2లో

## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల..



మిగతాది 2లో

| మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

| తొలి దశ నవంబర్ 26న పోలింగ్

| మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు

| మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 28న

## కొత్త తరాన్ని అభివృద్ధివైపు నడిపించాలి





| ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

| హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమం

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా యువత, మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 లో నిర్దేశించిన ప్రణాళికలోని పెరి అర్బన్ రీజియన్‌లో స్టార్టప్‌లు, ఇతర పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో యువ పారిశ్రామికవేత్తలు ఈ అద్భుతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు ప్రసంగించారు. కొత్త తరాన్ని అభివృద్ధివైపు నడిపించాలన్న ఆలోచనలతో పనిచేస్తోందంటూ సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, రకరకాల ఆలోచనలు, ప్రపంచంలో జరుగుతున్న అభివృద్ధి,

మిగతాది 2లో



## దేశాన్ని తప్పుదోవ పట్టించొద్దు

| చట్టబద్ధ వ్యాపారాలకు ఆటంకం కలగకుండా చూడాలని సీజేఐకి లేఖలు

| సాధారణ వ్యాపారంలో 10-20 శాతమే జరుగుతోందని సంఘాల వెల్లడి

| చిన్న వ్యాపారులు, కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడుతోందని ఆందోళన

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** పండగల సీజన్‌లో రాజకీయ నిరసనల ప్రభావం వ్యాపారాలపై పడుతోందని దేశవ్యాప్తంగా పలు వర్తక, పారిశ్రామిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. 'ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లకు వెళ్లే దారుల్లో ఆంక్షలు, రహదారుల దిగ్బంధం వల్ల వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నాయి. నిరసనల విషయంలో పునరాలోచించాలని లోక్‌సభలో

2 లో

## దక్షిణాది రాష్ట్రాలలో సభలు నిర్వహించాలి

| మహేష్ గౌడ్

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** దసరా తర్వాత రాష్ట్రం లో రెండు లక్షల మందితో భారీ స్థాయిలో మార్చ్ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. అదే విధంగా భారీ బహిరంగ సభ కూడా నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాదికి చెందిన రెండు రాష్ట్రాలలో సభ లు నిర్వహించాలని హై కమాండ్ నిర్ణయించినట్లు



పేర్కొన్నారు. ఈ రోజు బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మహిళా జర్నలిస్టుల ను అవమానించారని రాహుల్ గాంధీ పై చౌకబారు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ ఖర్గేకు షూస్ లేస్ కట్టారు. బీజేపీ మొలకెత్తడానికి వాజ్ పేయి,సుస్మా స్వరాజ్ కారణం వాళ్ళు లేకుంటే బీజేపీ మొలకెత్తేదా? అని ప్రశ్నించారు. ప్రజా స్వామ్యం లో నిరసన తెలిపే

2 లో



**విజయనగరం జడ్పీ రేసులో బొత్స సత్యనారాయణ కూతురు అనూష?**

| టీడీపీలోకి వెళ్లిన మేనల్లుడు చిన్న శ్రీనుకు చెక్ పెట్టే వ్యూహం

మిగతాది 2లో

## జనసేనలో చేరిన వంగవీటి రాధా..

| విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

| కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్

2 లో



# జనసేనలో చేరిన వంగవీటి రాధా..

మొదటి పేజీ తరువాయి

## విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుతున్నట్లు సమాచారం

## కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** :మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది.విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది.స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు

# కొత్త తరాన్ని అభివృద్ధివైపు నడిపించాలి

మొదటి పేజీ తరువాయి

వస్తున్న నూతన విధానాలను సంపూర్ణంగా యువత తరానికి అందించాలంటే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల విధానాలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, చట్టాలను కూడా అవగాహన కల్పించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు.“యువతకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, నూతన విధానాలు, చట్టాలపై అవగాహన కల్పించడంలో సమాఖ్యలు, చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయి. ఒకే వేదికపై వివిధ రంగాల అనుభవజ్ఞులను కలుసుకోవడం, వారి ఆలోచనలు, అనుభవాల నుంచి నేర్చుకోవడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు పారిశ్రామిక, రాజకీయ, న్యాయ, సినీ రంగాల్లో సాధించిన విజయాలను నమోదు చేసి భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా యువతకు స్ఫూర్తినివ్వవచ్చు. భారతదేశానికి 2047 అత్యంత ప్రాధాన్యత కలిగిన సంవత్సరం. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి దేశం సాధించిన ప్రగతిని సమీక్షించుకోవడంతో పాటు, భవిష్యత్ లక్ష్యాల సాధనకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలి.భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న వికసిత్ భారత్–2047 లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ప్రభుత్వం 2025లో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి, రాష్ట్ర అభివృద్ధికి నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించడంతో పాటు తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. రాష్ట్రాన్ని మూడు ప్రాంతీయ ఆర్థిక విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా, వనరులకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాం.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని సుమారు 2,100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 1.34 కోట్ల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్ అర్బన్ రీజియన్ జఖ=జు ను గుర్తించాం. హైదరాబాద్‌లోని కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటి ప్రాంతానికి తరలించి నగరంలో సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించాం.ఈ ప్రాంతంలోని కాలుష్యకారక పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన రాయితీలు, అనుమతులు, ఇతర సహకారం అందించాలనే ఉద్దేశంతో హిల్ట్ పాలసీని తీసుకొచ్చాం. పరిశ్రమల తరలింపు ప్రక్రియలో పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధిలో ఓఆర్ఆర్ కీలక పాత్ర పోషించింది. మెరుగైన రవాణా అనుసంధానంతో ఐటీ, ఫార్మా, విద్య, సర్వీస్ రంగాలు విస్తరించి నగరం నాలెడ్జ్ హబ్‌గా ఎదిగింది. ఇదే తరహాలో ఓఆర్ఆర్‌కు వెలుపల సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో 360 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్ అభివృద్ధి చేస్తున్నాం.ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్యనున్న సుమారు 10,500 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఈ ప్రాంతం యువ పారిశ్రామికవేత్తలకు స్టార్టప్‌లు, కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు గొప్ప అవకాశాలను అందిస్తుంది.రీజినల్ రింగ్ రోడ్ నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న సుమారు లక్ష చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించాం.2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రణాళికలతో పాటు వాటి అమలుకు అవసరమైన కార్యాచరణ, పెట్టుబడులు ఎంతో కీలకం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. పెట్టుబడులు పెట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్‌ను తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష. ప్రపంచ ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థల్లో సేవలు అందించే వారిలో భారతీయులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. అంతవరకే పరిమితం కాకుండా మనవాళ్లు సొంతంగా స్టార్టప్‌లు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.ప్రపంచవ్యాప్తంగా మహిళల భాగస్వామ్యం పెరిగిన దేశాలు ఆర్థికంగా పురోగమిస్తున్నాయి. భారతదేశంలోనూ మహిళల పారిశ్రామిక భాగస్వామ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉంది. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది.యువత, మహిళలకు సమానంగా అవకాశాలు కల్పించడం ద్వారా పారిశ్రామిక రంగంలో రాష్ట్రం మరింత పురోగతి సాధించగలదు” అని ముఖ్యమంత్రి గారు నొక్కి చెప్పారు.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల..

మొదటి పేజీ తరువాయి

## మున్సిపల్ ఫలితాలు ఈ నెల 30న

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నవంబర్ 3న

**అమరావతి,ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా బుధవారం విజయవాడలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చింది.తొలి విడతలో భాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 19న పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడిస్తారు. ఇక మూడో విడతలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్, లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కుముడులు వీడి, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది.

# దక్షిణాది రాష్ట్రాలలో సభలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



హక్కును కాల రాస్తాం అంటే ఎట్లా?బీజేపీ మతతత్వ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వాళ్లకు మద్దతు ఇస్తాం. సీజేపీ, ఇండియా కూటమి ఎవరి వారే పోరాటం చేస్తున్నారు. ప్రజా స్వామ్యంలో భాష గౌరవం ఉండాలి. అని అన్నారు.ఆయన మాట్లాడుతూ..”అయోధ్య మందిరానికి భూమి పూజ చేసింది రాజీవ్ గాంధీరాజకీయాలకోసం మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. రాముడికి రాజకీయాలకు ఏంటి సంబంధం. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ చేసిన తప్పిదాలు ఆధారాల తో సహా బయట పడుతున్నాయి. 2029 లో ఎవరు ఓడిపోబోతున్నారు అని ప్రజలు చెప్తున్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశం ప్రమాదం లో ఉంది. బీజేపీ పాలనలో సామాన్యులకు ఏమి జరగలేదు”అని అన్నారు.అదే విధంగా రాష్ట్ర సమస్యలపై మాట్లాడుతూ “15ఏండ్ల నుండి =జ ఎన్నికలు లేవు కాబట్టి నిర్వహించాం. ఓడినా గెలిచినా కార్మికుల శ్రేయస్సు కు కట్టుబడి ఉన్నాం. పట్టబద్రుల ఎన్నికల కోసం సీరియస్ గా ప్రయత్నం చేస్తున్నాం.ఎర్రవల్లి లో 45 ఎకరాలు ఎవరి కబ్జా లో ఉన్నాయో విచారణ జరుగుతుంది. కవిత ఫ్యామిలీ గురించి ఎక్కువగా వాస్తవాలు మాట్లాతుంది. కవిత మాట్లాడే వాస్తవాలు అన్ని ప్రజలకు అర్థం అవుతుంది. ఫామ్ హౌస్ ల మీద దాడి చేయాలని మా అభిమతం కాదు.సింగరేణి గర్జనకు అర్థం లేదు కాంగ్రెస్ పార్టీనే సింగరేణి కార్మికులకు ఫలాలు ఇస్తుంది.

# హిజాబ్‌పై ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

## ప్రభుత్వ నిర్ణయంపై దేశవ్యాప్తంగా నిరసనలు, తరగతుల బహిష్కరణ

## స్కూళ్ల బయట కన్నీళ్లు పెట్టుకుంటున్న విద్యార్థినుల వీడియోలు వైరల్

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** అజర్‌బైజాన్‌లో పాఠశాల యూనిఫాం నిబంధనల్లో చేసిన ఒక మార్పు తీవ్ర వివాదానికి, ఉద్రిక్తతలకు దారితీసింది. 2026 సెప్టెంబర్ 21న ఆ దేశ కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ చేసిన సవరణల ప్రకారం.. పాఠశాలల్లో హిజాబ్ ధరించిన విద్యార్థినులు, ఉపాధ్యాయులను లోపలికి అనుమతించడం లేదు. ఈ నిబంధన ఎక్కడా హిజాబ్‌ను నేరుగా నిషేధించకపోయినా ‘లౌకిక విద్యా సూత్రాలకు విరుద్ధమైన’ దుస్తులను అనుమతించబోమని పేర్కొంది. దీని ఫలితంగా, దేశవ్యాప్తంగా అనేక పాఠశాలల్లో హిజాబ్ ధరించిన వారిని గేటు వద్దే నిలిపేశారు.ఈ పరిణామంపై అజర్‌బైజాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పాఠశాలల్లోకి అనుమతించకపోవడంతో కన్నీరు పెట్టుకుంటున్న విద్యార్థినుల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు టీచర్లు విద్యార్థులకు సంఘీభావంగా పాఠశాల బయటే తరగతులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ మీడియా ఏజెన్సీ కథనం ప్రకారం.. లౌకిక సూత్రాలకు అనుగుణంగా యూనిఫాంలను ప్రామాణీకరించడానికే ఈ మార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది. ఈ నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్న ఆరోపణలతో 37 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.రాజ్యాంగం ప్రకారం అజర్‌బైజాన్ లౌకిక దేశమే అయినా.. జనాభాలో సుమారు 96 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ఈ నేపథ్యంలో మత స్వేచ్ఛను, విద్యా హక్కును ఈ నిబంధనలు కాలరాస్తున్నాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదంపై టర్కీ మాజీ సీహెచ్‌పీ నేత కెమల్ కిలిసిదరోగ్లు స్పందించారు. ఒకప్పుడు టర్కీలో కూడా ఇలాంటి ఆంక్షలు ఉండేవని గుర్తుచేస్తూ, మహిళలు తమ దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛను ఇవ్వాలని అజర్‌బైజాన్ ప్రభుత్వానికి సూచించారు. ఈ వివాదానికి ముగింపు పలకాలని సూచించారు.

# దేశాన్ని తప్పుదోవ పట్టించొద్దు



మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. వ్యాపార సంస్థలు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రధాని మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకోవాలని కోరాయి.

## పండగ సీజన్‌పైనే ప్రభావం!

ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, కేరళం రాష్ట్రాలకు చెందిన సంఘాలు అక్టోబర్ 12, 13 తేదీల్లో ఈ మేరకు లేఖలు రాశాయి. నవరాత్రులు, దసరా, దీపావళి, ఛఠ్ పూజ సమయంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని గుర్తుచేశాయి. ఈ తరుణంలో నిరసనల వల్ల వినియోగదారుల రాక తగ్గితే చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, రోజువారీ కూలీల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశాయి.

## రాజకీయాలకు వ్యాపారులు బలికావాలా?

‘భారతీయ ఉద్యోగ్ వ్యాపార్ మండల్’ ఢిల్లీ విభాగం, ఉత్తర్‌ప్రదేశ్ ఉద్యోగ్ వ్యాపార్ మండల్, ‘ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా’ తదితర సంఘాలు రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశాయి. రాజకీయ విభేదాలకు వ్యాపారులు ఆర్థిక మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశాయి. పండగల సమయంలో వీధి నిరసనలను విరమించి, చర్చలు, చట్టపరమైన మార్గాల ద్వారా తమ అభ్యంతరాలను వ్యక్తం చేయాలని సూచించాయి.

## ప్రధాని, సీజేఐకి వర్తక సంఘాల లేఖలు

ప్రధాని మోదీతో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ‘జైపూర్ వ్యాపార్ మహాసంఘ్’ లేఖలు రాసింది. మార్కెట్లలో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఢిల్లీలోని ‘న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్’, ‘నై సడక్ ట్రేడర్స్ అసోసియేషన్’, ‘మయాపురి పారిశ్రామిక సంఘం’ సహా పలు సంస్థలు కూడా మార్కెట్లకు రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని విజ్ఞప్తి చేశాయి.

## నిరసన హక్కుతో పాటు వ్యాపార హక్కులూ!

‘ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్స్’ (ఎఫ్ఏఐడీఏ), ‘బెంగళూరు హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్’ సైతం న్యాయపరమైన రక్షణ కోరాయి. మహిళా వ్యాపారులు, చిన్న పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ సంస్థల ఇబ్బందులనూ పలు సంఘాలు ప్రస్తావించాయి. కేరళంలోని ‘కాలికట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ’ కూడా మార్కెట్లు, రవాణా మార్గాలకు రక్షణ కల్పించాలని కోరింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన హక్కును గౌరవిస్తూనే, చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశాయి.ఖాన్ మార్కెట్‌లో 10–20 శాతానికే వ్యాపారం! ఢిల్లీలోని ‘ఖాన్ మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్’ అధ్యక్షుడు సంజీవ్ మెహ్రా తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసుల బారికేడ్ల వల్ల వినియోగదారులు మార్కెట్‌కు చేరుకోవడం కష్టంగా మారింది.

# విజయనగరం జడ్పీ రేసులో బొత్స సత్యనారాయణ కూతురు అనూష?

మొదటి పేజీ తరువాయి

## చిన్న శ్రీను కూడా తన కుమార్తెను బరిలోకి దించనున్నట్లు ప్రచారం



**అమరావతి,ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా జెడ్పీ చైర్‌పర్సన్ పీఠం కోసం వైసీపీ కొత్త వ్యూహానికి పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన తన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కి రాజకీయంగా చెక్ పెట్టేందుకు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తన కుమార్తె బొత్స అనూషను రంగంలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఈసారి బీసీ (మహిళ)కు రిజర్వ్ చేశారు. ఇదే ఇప్పుడు రాజకీయ సమీకరణాలకు కేంద్ర బిందువుగా మారింది. గతంలో వైసీపీ తరఫున జెడ్పీ చైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను, ఇప్పుడు టీడీపీ కూటమి తరఫున తన కుమార్తె సిరి సహస్రను బరిలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న శ్రీను దూకుడుకు కళ్లెం వేయాలంటే, బొత్స కుటుంబం నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా వృత్తిరీత్యా డాక్టర్ అయిన బొత్స అనూషను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం బొత్స అనూష భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# మూసీపై ఐకానిక్ స్టీల్ బ్రిడ్జ్

మొదటి పేజీ తరువాయి

కాంట్రాక్టర్లకే అప్పగిస్తారు. మూసీ పరిధిలోకి వచ్చే ఔటర్ రింగ్ రోడ్‌పై ఐకానిక్ కేబుల్ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టనున్నారు.
మొదట జోన్--1ఏలో హిమాయత్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 7.53 కి.మీ మేర నది నియంత్రణ, వరద నివారణ చర్యలు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, నది గట్ల బ్యూటిఫికేషన్, రోడ్లు, వంతెనలు, అండర్‌గ్రౌండ్ యుటిలిటీ కారిడార్స్, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, ట్రంక్ సీవరేజ్ లైన్లు, రబ్బర్ డ్యామ్‌ల నిర్మాణం చేపడతారు. జోన్--1బీలో ఉస్మాన్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.52 కి.మీ మేర అభివృద్ధి పనులతో పాటు ఔటర్ రింగ్ రోడ్‌పై అత్యంత విలాసవంతమైన ఐకానిక్ కేబుల్ స్టీల్ బ్రిడ్జ్ నిర్మిస్తారు.

## ముఖ్యమైన తేదీలివీ:



టెండర్ డాక్యుమెంట్ల్ డౌన్‌లోడ్ ప్రారంభం: ఈ నెల 15 (సాయంత్రం 4 గంటల నుంచి)
ప్రీ--బిడ్ సమావేశం: ఈ నెల 29 (మధ్యాహ్నం 3 గంటలకు)
బిడ్ల సమర్పణకు చివరి తేదీ: నవంబర్ 26 (సాయంత్రం 5 గంటల వరకు)

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం, అక్టోబర్,15, 2026

www.trinetnews.com

# విజయనగరం జిల్లాకు జల'వరం'

**విజయనగరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
విజయనగరం జిల్లా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చే నిమిత్తంవెంటనేచేయాల్సినపనులపై ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు దృష్టి సారించారు. ఉప ముఖ్యమంత్రివర్యుల కార్యాలయానికి విజయనగరం జిల్లా నుంచి వచ్చిన వివిధ వినతులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 22.14 కోట్లతో చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆమోదం తెలిపారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి వీబీజి రామ్ జి పథకం (వీబీ –జీ రామ్ జీ )లో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ. 205.69 కోట్లు జిల్లాకు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వాటిని ఉపయోగించి జిల్లాలో మొత్తం 454 చెరువులకు జీవం పోయనున్నారు. చెరువుల్లో పూడిక తొలగించి, పునరుద్ధరణ చేయడంతోపాటు నీరు సరఫరా అయ్యే కాలువలు పునరుద్ధరణ, స్లూయిస్ గేట్లకు



మరమ్మతులు చేయనున్నారు. 454 చెరువులకు సరికొత్త కళ తెచ్చేలా ఈ పనులు వెంటనే మొదలు కానున్నాయి. ఈ పనుల వల్ల విజయనగరం జిల్లాలోని వందలాది గ్రామాలకు తాగు, సాగునీటి కొరత తీరుతుంది.

# నాణ్యతా ప్రమాణాల్లో టీజీఎస్పీడీసీఎల్ సరికొత్త మైలురాయి

## నాలుగు అంతర్జాతీయ నాణ్యతా గుర్తింపులు.. విద్యుత్ పంపిణీ రంగంలో మరో ముందడుగు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
విద్యుత్ పంపిణీ రంగంలో నాణ్యతా ప్రమాణాల అమలు, సమాచార భద్రత, స్టోర్స్ నిర్వహణ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్ ) మరో కీలక మైలురాయిని అధిగమించింది. అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా సంస్థకు నాలుగు నాణ్యతా గుర్తింపులు లభించాయి. నాణ్యతా నిర్వహణకు సంబంధించి సమాచార భద్రతకు 27001, స్టోర్స్ నిర్వహణలో జపనీస్ 5ఎ విధానం, వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నందుకు క్వాలిటీ మార్క్ గుర్తింపులు దక్కాయి. సంస్థలో నిర్వహణ సామర్థ్యం, సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపులు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్ ఈ నాలుగు గుర్తింపులను స్వీకరించారు. ఐఎస్ఓ

ఆడిటర్ శివయ్య సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు, కంపెనీ సెక్రటరీ అనిల్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ (రూరల్) బాలస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

**నాణ్యతా నిర్వహణకు ISO 9001**

సంస్థలోని కార్యాలయాలు, వివిధ విభాగాల్లో నాణ్యతా నిర్వహణ విధానాలను సమర్థంగా అమలు చేయడం, రికార్డుల నిర్వహణ, అంతర్గత నియంత్రణ, పర్యవేక్షణ, కార్యాచరణ ప్రక్రియలను మెరుగుపరచడం, నిరంతర అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలకు సంబంధించి ఐ ఎస్ఓ 9001 గుర్తింపు లభించింది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా విధులను నిర్వహిస్తూ, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరచడానికి ఈ ప్రమాణం దోహదపడుతుంది. సంస్థలో జవాబుదారీతనం పెంపొందించడంతోపాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన నిర్వహణ విధానాలకు ఇది ప్రాధాన్యతనిస్తుంది.

**సమాచార భద్రతకు పెద్దపీట**

?ప్రస్తుత డిజిటల్ యుగంలో సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థకు సంబంధించిన ఐటీ నెట్‌వర్క్‌లు, కీలక సమాచారం, డేటా పరిరక్షణ, సమాచార ప్రాప్యతపై నియంత్రణ, సైబర్ ముప్పుల నిర్వహణ వంటి అంశాల్లో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తున్నందుకు ఐఎస్ఓ

27001 గుర్తింపు లభించింది. సంస్థ సమాచార గోప్యత, సమగ్రతను కాపాడటంతోపాటు అవసరమైన సమయంలో సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఈ ప్రమాణం ఉపయోగపడుతుంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ గుర్తింపు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

**స్టోర్స్ నిర్వహణలో జపనీస్ 5ఎ విధానం**

విద్యుత్ పంపిణీ వ్యవస్థకు అవసరమైన పరికరాలు, సామగ్రి నిల్వ, వాటి నిర్వహణలో క్రమశిక్షణను పెంపొందించేందుకు జపాన్‌లో అభివృద్ధి చేసిన 5ఎ విధానాన్ని అమలు చేయడం ద్వారా మరో గుర్తింపు లభించింది. స్టోర్స్‌లో పరిశుభ్రత, క్రమబద్ధీకరణ, ప్రమాణీకరణ, క్రమశిక్షణ, నిరంతర అభివృద్ధికి ఈ విధానం ప్రాధాన్యతనిస్తుంది. విద్యుత్ సరఫరా, నిర్వహణ పనులకు అవసరమైన సామగ్రిని సక్రమంగా నిల్వ



చేయడం, సులభంగా గుర్తించడం, నిల్వల వివరాలను పక్కాగా నిర్వహించడం, అవసరమైన సమయంలో వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో ఈ విధానం కీలకంగా ఉంటుంది. తద్వారా నిర్వహణ పనుల్లో జాప్యాన్ని తగ్గించి, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

**నాణ్యమైన సేవలకు క్వాలిటీ మార్క్**

?వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సేవలు అందించేందుకు గత ఐదేళ్లుగా టీజీఎస్పీడీసీఎల్ చేస్తున్న కృషికి గుర్తింపుగా క్వాలిటీ మార్క్ లభించింది. విద్యుత్ సేవల నాణ్యత, కార్యనిర్వహణ సామర్థ్యం, సేవల్లో నిరంతర మెరుగుదల, వినియోగదారుల సంతృప్తికి సంస్థ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ గుర్తింపు ప్రతిబింబిస్తోంది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సంస్థ చేపడుతున్న చర్యలకు ఇది ప్రోత్సాహాన్నివ్వనుంది.

ప్రభుత్వ ప్రోత్సాహం.. ఉద్యోగుల సమష్టి కృషి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం విద్యుత్ రంగ అభివృద్ధి, మౌలిక సదుపాయాల బలోపేతం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపులు ప్రాధాన్యతను చేకూర్చాయి. సంస్థలోని అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ నాణ్యతా ప్రమాణాలను పాటించడం, సమాచార భద్రతను బలోపేతం చేయడం, స్టోర్స్ నిర్వహణను క్రమబద్ధీకరించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాల్లో చేస్తున్న కృషికి ఈ గుర్తింపులు ప్రతిఫలంగా నిలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల అంకితభావం, సమష్టి కృషితోనే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. భవిష్యత్తులోనూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, నిర్వహణలో పారదర్శకతను పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం, వినియోగదారుల సంతృప్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా టీజీఎస్పీడీసీఎల్ ముందుకు సాగుతోంది. నాలుగు నాణ్యతా గుర్తింపులు సంస్థకు గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించేందుకు స్ఫూర్తినిస్తున్నాయి. నాణ్యతను కేవలం ధ్రువపత్రాలకే పరిమితం చేయకుండా, ప్రతి ప్రక్రియలో క్రమశిక్షణను, ప్రతి పనిలో జవాబుదారీతనాన్ని, ప్రతి సేవలో నిబద్ధతను పాటిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవడమే సంస్థ ముందున్న లక్ష్యమని సీఎండీ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు.

# స్క్రాబుల్ పోటీల్లో భాష్యం విద్యార్థిని సత్తా...

## కేంద్ర స్థాయి విజేతగా లక్ష్మీ శివశ్రీ.. జాతీయ పోటీలకు ఎంపిక



**పిఠాపురం,, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
స్క్రాబుల్ పోటీల్లో పిఠాపురం భాష్యం హైస్కూల్‌కు చెందిన పదో తరగతి ఐఐటీ విద్యార్థిని ఆర్. లక్ష్మీ శివశ్రీ ప్రతిభ కనబరిచింది. కేంద్ర స్థాయి స్క్రాబుల్ పోటీల్లో విజేతగా నిలిచి, హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో పాఠశాలతో పాటు పిఠాపురం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

విద్యార్థిని సాధించిన విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఈస్ట్–1 జెడ్ఈఓ వి. గోవిందరాజు, ఈస్ట్–4 జెడ్ఈఓ పి. వేణు, జెడ్‌సీఓ బి. శిరీష, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, లిటిల్ చాంప్స్ హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

స్క్రాబుల్ ఆట ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల పదజాలం, స్పెల్లింగ్ నైపుణ్యాలు, తార్కిక ఆలోచన, ఏకాగ్రత, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెంపొందుతాయని పాఠశాల ప్రతినిధులు తెలిపారు. విద్యార్థినిలోని ప్రతిభ, పట్టుదల, కృషి ఈ విజయానికి కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# శాంతి, స్వతంత్ర నిర్ణయాలే ఇండో--పసిఫిక్‌కు పునాది: రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని దేశాలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ, తమ ప్రయోజనాలనుకాపాడుకుంటూ, శాంతియుతంగా అభివృద్ధి సాధించే ఇండో--పసిఫిక్ ప్రాంతాన్ని భారత్ కోరుకుంటోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సరిహద్దులకు అతీతంగా విస్తరిస్తున్న సంప్రదాయ, నూతన భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు పరస్పర విశ్వాసం, సార్వభౌమత్వానికి గౌరవం, అంతర్జాతీయ చట్టాల అనుసరణ, నిరంతర చర్చలు అవసరమని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని మనోహర్ పారికర్ రక్షణ అధ్యయనాలు, విశ్లేషణల సంస్థ (ఎంపీ--ఐడీఎస్ఏ)లో బుధవారం ప్రారంభమైన తొలి ఆసియాన్--భారత్ రక్షణ మేధో సంస్థల వేదికలో ఆయన ప్రసంగించారు. శాంతి, సుస్థిరత, సౌభాగ్యంతో కూడిన అందరికీ భాగస్వామ్యం కల్పించే ఇండో--పసిఫిక్ నిర్మాణంలో భారత్, ఆసియాన్‌లకు ఉమ్మడి ఆసక్తి ఉందన్నారు. భారత 'యాక్ట్ ఈస్ట్' విధానం, 'సాగర్', 'మహాసాగర్' దృక్పథాలువిస్తృతసహకారాన్నిప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. భారత ఇండో--పసిఫిక్ దృక్పథంలో ఆసియాన్‌కు కేంద్ర స్థానం ఉందని పేర్కొన్నారు.

వ్యూహాత్మక పోటీ, సముద్ర ప్రాంతాల్లో ఉద్రిక్తతలతో పాటు ఉగ్రవాదం, సైబర్ నేరాలు, సముద్రపు దోపిడీలు, అక్రమ రవాణా, చట్టవిరుద్ధ చేపల వేట, వాతావరణ విపత్తులు, కీలక సరఫరా గొలుసులకు ముప్పు వంటి సవాళ్లను ఏ ఒక్క దేశమూ ఒంటరిగా ఎదుర్కోలేదన్నారు

. అభిప్రాయభేదాలు వివాదాలుగా మారకముందే శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏదో ఒక పక్షాన్ని ఎంచుకోవాలనే ఒత్తిడి లేకుండా దేశాలు కలిసి పనిచేసే ప్రాంతీయ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు.

**సముద్ర భద్రత ఉమ్మడి బాధ్యత**

హిందూ మహాసముద్రం, ఆగ్నేయాసియా సముద్ర జలాలు పరస్పరం అనుసంధానమైనవని, వాణిజ్యం, ఇంధనం, ప్రజల రాకపోకలు, నిత్యావసరాల రవాణాకు కీలకమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ జలాల్లో భద్రతను కాపాడటం ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. సముద్ర కార్యకలాపాలపై అవగాహన, నౌకాదళాలు కలిసి పనిచేసే సామర్థ్యం, జలాంతర్గత పరిస్థితులపై సమాచార సహకారాన్ని బలోపేతం చేయడం ద్వారా నిబంధనల ఆధారిత సముద్ర వ్యవస్థను సాధించవచ్చన్నారు.

2026ను ఆసియాన్--భారత్ సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి



లక్ష్యాలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సముద్ర సమాచార మార్పిడిని మెరుగుపరచడంతో పాటు నౌకాదళాలు, తీరరక్షక దళాల మధ్య సహకారం పెంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితులకు సంయుక్తంగా స్పందించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.

**నూతన సాంకేతికతలో సంయుక్త పరిశోధనలు**

కృత్రిమ మేధస్సు, డ్రోన్లు, సైబర్ సామర్థ్యాలు, అంతరిక్ష ఆధారిత వ్యవస్థలు రక్షణ రంగంలో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయని మంత్రి అన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్లు ఖరీదైన రక్షణ వ్యవస్థలకు సవాలు విసురుతున్నట్లు ఇటీవలి ఘర్షణలు చూపించాయని పేర్కొన్నారు. అందుబాటు ధరల్లో, మారుతున్న అవసరాలకు అనుగుణంగా పనిచేసే పరిష్కారాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆవిష్కరణల్లో స్టార్టప్‌లు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, చిన్న పరిశ్రమలకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. భారత్‌లోని ఐడెక్స్, టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ వంటి కార్యక్రమాలు రక్షణ అవసరాల కోసం ఆవిష్కర్తలతో సహకారానికి మార్గం కల్పించాయని వివరించారు. డ్రోన్ల నిరోధక వ్యవస్థలు, సైబర్ రక్షణ, సముద్ర నిఘా, విపత్తు స్పందనపై సంయుక్త పరిశోధనలు, పరీక్షలు, యువ పరిశోధకుల పరస్పర మార్పిడి చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో సున్నితమైన సమాచారం, మేధోసంపత్తి హక్కులను పరిరక్షించాలని స్పష్టం చేశారు.

**ఆత్మనిర్భరతతో భాగస్వామ్య అవకాశాలు**

ఆసియాన్ దేశాల అవసరాలు, ప్రాధాన్యాలకు అనుగుణంగా గస్తీ నౌకలు, రాడార్లు, గగనతల రక్షణ వ్యవస్థలు, హెలికాప్టర్లు, డ్రోన్లు తదితర రంగాల్లో సహకారానికి భారత్ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' దేశీయ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని, స్వావలంబన అంటే ఒంటరిగా పనిచేయడం కాదని అన్నారు. విశ్వసనీయ భాగస్వాములతో కలిసి పరికరాల రూపకల్పన, తయారీ, నిర్వహణ, మెరుగుదలకు అవకాశాలు కల్పిస్తుందని వివరించారు.

సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి, నిర్వహణ--మరమ్మతులు--సమగ్ర పునరుద్ధరణ (ఎంఆర్ఓ), శిక్షణ, దీర్ఘకాలిక సాంకేతిక సహాయం ద్వారా స్థానిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. పరిశ్రమలకు తోడ్పాటు లభించడంతో పాటు సరఫరా గొలుసులు మరింత విశ్వసనీయంగా మారతాయన్నారు. స్పష్టమైన అవసరాలు, అమ్మకాల అనంతర సేవలు, సాంకేతిక పరిరక్షణ, బాధ్యతలు--ప్రయోజనాల సముచిత పంపిణీతో దీర్ఘకాల భాగస్వామ్యాలను నిర్మించాలని సూచించారు.

**విపత్తులపై ముందస్తు సమన్వయం**

తుపాన్లు, వరదలు, సముద్ర మట్టం పెరుగుదల, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు నౌకాశ్రయాలు, వాణిజ్యం, ప్రజల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మానవతా సహాయం, విపత్తు ఉపశమనాన్ని రక్షణ చర్చల్లో నిరంతర అంశంగా చేర్చాలని కోరారు. సంక్షోభం తలెత్తకముందే అనుభవాలు, ఉత్తమ పద్ధతులను పంచుకుంటూ సమన్వయం మెరుగుపరచుకోవాలని సూచించారు.

మేధో సంస్థలు ప్రభుత్వాలకు విశ్లేషణతో పాటు ఆచరణ సాధ్యమైన సూచనలు అందించాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సముద్ర భద్రత, సైబర్ ముప్పులు, నూతన సాంకేతికతలు, విపత్తు స్పందన, రక్షణ పరిశ్రమల సహకారంపై సంయుక్త పరిశోధన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. యువ పరిశోధకులకు ఫెలోషిప్‌లు, సందర్శన కార్యక్రమాలు, సంయుక్త ప్రచురణలు చేపట్టడంతో పాటు ఎంపిక చేసిన ప్రయోగాత్మక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

ఎంపీ--ఐడీఎస్ఏ డైరెక్టర్ జనరల్, రాయబారి సుజన్ ఆర్. చినాయ్ స్వాగతోపన్యాసం చేస్తూ, భారత్‌తో పాటు ఆసియాన్‌లోని మొత్తం 11 సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ వేదికను రక్షణ సంబంధాల్లో కీలక మైలురాయిగా అభివర్ణించారు.

అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే ఈ సదస్సులో ప్రాంతీయ సుస్థిరత, సముద్ర భద్రత, విపత్తు సహాయం, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, అంతరిక్షం, మానవరహిత వ్యవస్థలు, రక్షణ పరిశ్రమల భాగస్వామ్యం, పటిష్ఠ సరఫరా గొలుసులపై చర్చించనున్నారు.

# అధికార పక్షమైనా.. ప్రతిపక్షమైనా అభివృద్ధిలో వివక్ష లేదు

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదు.. అర్హతే ప్రామాణికం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబం ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పరిమితమైతే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా చూస్తోందని అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర పరిశ్రమలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని



తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారి చేతుల మీదుగా తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి, సమీప ప్రాంతాల్లోని అర్హులైన పేదలకు నిబంధనల ప్రకారం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఉన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు 440 కోట్ల రూపాయిలు ఖర్చు చేశామని మంత్రి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ ఎండీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూచౌదరి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో లబ్దిదారులు స్నేహ, శివకుమారి, రెహ్మతి తదితరులు మాట్లాడి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని, ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. అనంతరం ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపు జరిగింది.

# 3 వన సంరక్షణ సమితులకు రూ.15.40లక్షల చెక్కుల పంపిణీ చేసిన.. ఎమ్మెల్యే

## పచ్చదనం గ్రామాభివృద్ధికి నిధులు వినియోగించాలని సూచించిన ఎమ్మెల్యే

**కాట్రేనికోన్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**
అటవీ సంపద పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) సూచించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో తోటలను అభివృద్ధి చేసిన మూడు వన సంరక్షణ సమితులకు రూ.15,40,299 విలువైన చెక్కులను జిల్లా అటవీ శాఖ అధికారి నగిడి నాగేశ్వరరావు సమక్షంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న



సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంతో పాటు గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూర్చేలా పనిచేయాలన్నారు. అభివృద్ధి చేసిన తోటలను నిరంతరం సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపునకు సమితుల సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండల పరిధిలోని మగసానితిప్ప వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్), మగసానితిప్ప కాలనీ వన సంరక్షణ సమితి, భైరవలంక వన సంరక్షణ సమితులకు ఆర్థిక ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే అందజేయడం జరిగిందని జిల్లా అటవీ శాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నగిడి నాగేశ్వరరావు, దాట్ల పవన్, సత్యం, ఇతర కూటమి నాయకులు, వన సంరక్షణ సమితుల ప్రతినిధులు పాల్గొన్నారు.ఖ

త్రినెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం,అక్టోబర్,15, 2026
www.trinetnews.com

# జగిత్యాలలో 40వ వార్డు దుర్గాదేవి కుంకుమ పూజలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భగత్ సింగ్ యువసేన జగిత్యాల వారి ఆధ్వర్యంలో, రుద్ర భవాని సేవా సమితి నిర్వహణలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారుఅలాగే పట్టణములోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం అంగడి బజార్లో శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, జగిత్యాల పట్టణం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, భగవత్ బాంధవులు, భగత్ సింగ్ యువసేన సభ్యులు, రుద్ర భవాని సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర కల్యాణ మండపం దగ్గర అన్నసంతర్పణ, అన్నదాత పన్నాల బుచ్చిరెడ్డి...







**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

:కీసర కల్యాణ మండపం వద్ద శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. అన్నసంతర్పణ దాత కీసర మండల్ (సింగల్ విండో వైస్ చైర్మన్) పన్నాల బుచ్చిరెడ్డి, కమిటీ నిర్వాహకులు మాజీ ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసి, మరియు మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య అధ్యక్షులు రమేష్ గుప్తా, మాజీ వార్డు మెంబెర్ దయానంద్ గౌడ్, మాజీ వార్డు మెంబెర్ రవికుమార్, గురు స్వామి ప్రభాకర్ చారి, కానుకుర్తి కృష్ణ(ఆర్టీసి), శ్రీకాంత్, సింగిరెడ్డీ బాలకృష్ణ రెడ్డీ, నర్సింహా(చిన్న), వెంకటేష్ గౌడ్, రాగుల రమేష్, రాందాస్ తదితరులు కలిసి పన్నాల బుచ్చిరెడ్డీ ని అర్చకులు సందీప్ శర్మ తో నిర్వాహకులు ఆశీర్వచనం చేయించారు.తరువాత కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పన్నాల బుచ్చిరెడ్డి దంపతులు

# గౌరిపల్లిలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు





**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పరిధిలోని గౌరిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి గ్రహానికి గజస్తం ప్రతిష్టాత్మక నాకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ సభ్యులు,జిల్లా నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,గ్రామ యువకులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి గట్కా మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి రిహాన్ ఎంపిక

## భైంసా విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ప్రతిభ.. అక్టోబర్ 23న న్యూఢిల్లీలో జాతీయ పోటీలు




**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ ఆల్ఫోర్స్ హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి రిహాన్ జాతీయ స్థాయి గట్కా మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు.ఈ నెల 10, 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని మేడ్చల్‌లో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో రిహాన్ అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 23న న్యూఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో అతడు పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి రిహాన్‌ను అభినందించారు. క్రీడల పట్ల అతనికున్న అంకితభావం, క్రమశిక్షణ, ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడంలో కృషి చేసిన పీఈటీలు సంతోష్ రెడ్డి, విలాస్‌లను అభినందించారు.జాతీయ స్థాయి పోటీల్లో రిహాన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలతో పాటు నిర్మల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా

# డాక్టర్ రాజేశ్వర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

తానూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు, డాక్టర్ రాజేశ్వర్ రావు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ రాజేశ్వర్ రావు మృతి తానూరు ప్రాంతానికి తీరని లోటని అన్నారు. ఆయన చేసిన సేవలు, సమాజం పట్ల చూపిన నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ సుగంధ మాధవరావు పటేల్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతరెడ్డి, మాజీ జడ్పీటీసీ భూచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిరజీ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి భీమ్ రావు, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ గని, ధర్మేందర్ తదితర మండల

# వినాయక్ దేశ్ పాండే మాతృమూర్తి మృతి – కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి





**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

బాసర మండల కేంద్రానికి చెందిన వినాయక్ దేశ్ పాండే గారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్య కారణంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ సయ్యద్ అలీ, మాజీ ఉప సర్పంచ్ ఫసి, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ

# విబిజి రామ్ జీ పథకం కింద అర్హులందరికీ ఉపాధి కల్పించాలి: నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.






**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

గ్రామీణ ప్రాంతాల్లో విబిజి రామ్ జీ పథకం అమలు, అర్హులకు ఉపాధి కల్పన, నీటి సంరక్షణ పనులు చేపట్టే అంశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధితఅధికారులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో విబిజి రామ్ జీ జాబ్ కార్డులు కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగానూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, క్షేత్ర సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం చేత వ్యవసాయం, తదితర అంశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికీ విబిజి రామ్ జీ కింద 125 రోజుల పని కల్పించాలన్నారు. ఉపాధి కల్పన ద్వారా పేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించినట్లవుతుందన్నారు. ఈ పథకం కింద 375 రకాల పనులు చేసుకోవచ్చని, జిల్లాలో అవకాశం ఉన్న పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పనికి వెళ్లేలా ప్రజల్ని ప్రోత్సహించాలని తెలిపారు. నీటి సంరక్షణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనిద్వారా పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా, భూగర్భ జలాల సంరక్షణకుతోడ్పడినవారమవుతామని తెలిపారు.

ఈ సమావేశంలో ఇన్ ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేశ్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గ్రంధి జన్మదిన వేడుకలు. వృద్ధులకు అన్నదానం, స్వీట్స్,పండ్లు పంపిణీ

**అధికారంలో ఉన్న లేకపోయినా గ్రంధి చేసిన అభివృద్ధి కనిపిస్తుంది...**









**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు తాడేరు లోని వృద్ధాశ్రమలో బుధవారం ఘనంగా జరిగాయి. గ్రంధి శ్రీనివాస్ అభిమానులైన తమిరి శరత్, వెదురుపర్తి అరుణ్ కుమార్, చలపాక కృష్ణ భవానిల ఆధ్వర్యంలోభారీ కేకును కట్ చేసి వృద్ధులకు అన్నదానం, స్వీట్స్ పండ్లును గ్రంధి శ్రీనివాస్ తనయుడు, యువ నాయకుడు గ్రంధి రవితేజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య లు మాట్లాడుతూ గ్రంధి శ్రీనివాస్ అధికారంలో ఉన్న లేకపోయినా అని ఇప్పుడు ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తారని వెల్లడించారు. ఎమ్మెల్యేగా ఆయన చేసిన నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ముఖ్యంగా భీమవరం పట్నంలో ట్రాఫిక్ సమస్య లేకుండా అండర్ టన్నెల్స్ ను నిర్మించారని, వంద పడకల ఆసుపత్రికి నాలుగు ఎకరాల ఖరీదైన భూమిని దానం చేయడమే కాకుండా ఆసుపత్రి నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. అంతేకాకుండా అనేక అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా నిర్మించడం జరిగిందన్నారు. గ్రంధి రవితేజ మాట్లాడుతూ అధికారంతో పని లేకుండా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సంక్షేమానికి తన తండ్రి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నా మన మహేష్, ఎర్రం శెట్టి చందు(కొండ), నందమూరి సుధాకర్, శ్రీశైలం నాగబాబు, వరం, మద్దాల సత్యనారాయణ, సాధనాల బాలయ్య తదితరులు

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్ష.. పెండింగ్ కేసుల పరిష్కారంపై ఎస్పీ కీలక ఆదేశాలు





**త్రినెట్ న్యూస్, అక్టోబరు 14:**

ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్.జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నేర సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసుల పరిష్కారం, ఈ-పెట్టీ కేసుల డిస్పోజల్, దసరా బందోబస్తు, దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి కీలక సూచనలు చేశారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం 60, 90 రోజుల గడువుతో దర్యాప్తులో ఉన్న కేసులను నిర్దేశిత సమయంలోగా నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేయాలని, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు.ఈ-పెట్టీ కేసుల డిస్పోజల్ఈ-పెట్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.దుర్గామాత, దసరా బందోబస్తు ఏర్పాట్లుదసరా పండుగతో పాటు దుర్గామాత ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నిమజ్జన మార్గాలు, చెరువులు, వాగుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మల్లేష్,

## కరీంనగర్ ఎస్ఆర్ఆర్ పీజి రెండవ మరియు నాలుగవ సెమిస్టర్ ఫలితాలు విడుదల





**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానామస్ కళాశాల పీజీ రెండవ మరియు నాలుగవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మరియు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య తిరుకోవెల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందంతో కలిసి విడుదల చేశారు

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ రెండవ సెమిస్టర్ లో 86 శాతం, నాలుగవ సెమిస్టర్ లో 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారుఈ సందర్భంగా పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది కళాశాల నుండి బయటకు వెళ్తున్న పీజీ మూడవ బ్యాచ్ అని, వారు జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పీ నితిన్, టి రాజయ్య, టీజీసీజీటిఏ అధ్యక్షులు మరియు ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య తిరుకోవెల శ్రీనివాస్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ తాండ్ర కరుణాకర్, డాక్టర్ ఎం మల్లారెడ్డి, పీజీ సమన్వయకర్త మధు రాజేష్, అకాడమిక్ సమన్వయకర్తలు డాక్టర్ ఏ.శంకరయ్య, డాక్టర్ కట్టా వేణు, ఐక్యూఏసి సమన్వయ హర్ జ్యోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగిత్యాల 3వ వార్డులో బతుకమ్మ సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని 3వ వార్డులో గాయత్రి మేక్ ఓవర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు -- 2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.జ్యోతి మాట్లాడుతూ మన సంస్కృతి.. మన సంప్రదాయం.. మన బతుకమ్మ.. మన ఆత్మీయత.. అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, పూల పండుగ గొప్పతనానికి ప్రతీకగా నిలిచాయి. బతుకమ్మ పండుగ మన తెలంగాణ అస్తిత్వాన్ని, మహిళల ఐక్యతను, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెబుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ రాగుల ప్రదీప్ కుమార్, సిద్ధి హిందూ యూత్ సభ్యులు మరియు మహిళలు, పిల్లలు, భగవత్ బాంధవులందరూ పాల్గొన్నారు

## రాయికల్ లో ఈనెల19న బతుకమ్మ పండుగ20న దసరా పండుగలు-మున్సిపల్ చైర్మన్ కట్కాం,రవీందర్



**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**




జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో 19 ఈ నెల 19 సోమవారం బతుకమ్మ పండుగ మంగళవారం దసరా జరుపుకోవాలని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుందని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తెలిపారు.

బతుకమ్మ పండుగ కొరకు పెద్ద చెరువు వద్ద అన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆనందోత్సవాల మధ్య మహిళలు బతుకమ్మ పండుగనుజరుపుకోవాలనిఅలాగేదసరా మంగళవారం నాడు పట్టణంలోజరుపుకోవాలనిమున్సిపల్పాలకవర్గం నిర్ణయించామని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు సహకరించాలని రవీందర్ కోరారుఇది ఇలా ఉండగా బతుకమ్మ పండుగ జల్మై చెరువుదగ్గర బతుకమ్మ ఘాటు కట్టాలని కోరగా మున్సిపల్ చైర్మన్ అవార్డుసభ్యులు పోయి అక్కడ వాస్తవమైన పరిస్థితులను చూసిన రవీందర్ ఆవార్డు ప్రజలు ఇది ఇలా ఉండగా రాయికల్ పట్టణము సమస్యలతో పోరాడుతున్న ప్రజల అవసరాలను తీర్చడంలో విఫలమైన

## జగిత్యాలపట్టణం విద్యానగర్‌లో గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గ అమ్మవారు





**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

జగిత్యాలపట్టణం విద్యానగర్‌లో జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జయ దుర్గ అమ్మవారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.
ఈ కార్యక్రమంలో జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, ఫణిభూషణ్, ప్రసన్న, శ్రీరామ్, భగీరథ, నలువాలభగీరత్, అలిశెట్టి సాయిభూషణ్ తమ్ముడు సాయి, హరీష్, తిరుపురం రాం చందర్, ద్యావన పెల్లి శంకర్, మాధురి, ఆయన్స్, ఆధ్వి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం దేవరకొండ మండల పరిధిలోని పడమటిపల్లి సబ్‌స్టేషన్ ఎదుట వ్యవసాయ విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతులు చేపట్టిన సబ్‌స్టేషన్ ముట్టడి, నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యవసాయ రంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయానికి విద్యుత్ అందక, సాగునీరు లేక పొలాల్లో పంటలు ఎండిపోతుంటే రైతులు కంటతడి పెడుతున్నారని వాపోయారు.

**పొట్ట దశలోనే పంటలకు గండం**

ప్రస్తుతం పంటలు అత్యంత కీలకమైన పొట్ట దశలో ఉన్నాయని, ఈ సమయంలో విద్యుత్ సరఫరానిలిచిపోతేపంటలుపూర్తిగానాశనమవుతా యని ఆయన హెచ్చరించారు. రైతులు ఎంతో కష్టపడి, బయట అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారని, ఆ పంటలను కాపాడుకునేందుకు అవసరమైనవిద్యుత్‌నుఅందించడంలోఅధికారులు , ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. గ్రామాల్లో రోజురోజుకూ పంటలు




ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

**ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడిలో నిర్లక్ష్యం**

పల్లెల్లో విద్యుత్ లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుంటే, వాటి స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చడానికి రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, దీంతో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతోందని తెలిపారు.

**యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌పై సమాధానం చెప్పాలి**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి పూర్తి అవకాశాలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కోతలు ఎందుకు విధించాల్సి వస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్ అని ప్రకటనలు గుప్పించిన ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం రైతులకు విద్యుత్ కోతలు మిగిల్చిందని విమర్శించారు.
నిరంతర విద్యుత్ రైతుల పంటలు ఎండిపోకుండా



తక్షణమే నిరంతరాయంగా, నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలి
యుద్ధప్రాతిపదికన కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో వెంటనే కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించాలి.
పంట నష్టపరిహారం విద్యుత్ కోతల వల్ల పంటలు నష్టపోయిన ప్రతీ రైతునూ గుర్తించి, అర్హులైన అందరికీ తక్షణమే తగిన నష్టపరిహారం అందించాలి.
ఈ ముట్టడి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డిలతో పాటు పలు గ్రామాల సర్పంచులు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నాగవరం వెంకటేశ్వర్ రావు, తోటకూర వెంకటయ్య, తిరుపతి నాయక్, సంకూ కొండల్ రెడ్డి, దేప శైలేందర్ రెడ్డి, కొమ్ము రామస్వామి, నూతనకంటి రఘు, పాత్లావత్ దశ్రు నాయక్, జెల్ల రేణు గౌడ్, నాయకులు సూరి, యాదయ్య, చరణ్ మరియు భారీ సంఖ్యలో స్థానిక రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గానికి మొదటి విడతలో 3,300 ఇందిరమ్మ ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేసాను -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో పలువురు లబ్ధిదారుల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన మంచాల లక్ష్మీ--ధర్మారాజు, కార్కూరి జల వెంకటేష్ దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు, అలియా నాయక్ తండాకు చెందిన లావుడియా సుగుణ--రాజు, అనిత-- భాషా దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్అలాగే కట్కాపూర్ ఆలూరు గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటోందని తెలిపారు.గత 20 సంవత్సరాలుగా గ్రామీణ



ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారని, వారి కలనుసాకారంచేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారనిఅన్నారుజగిత్యాలనియోజకవర్గానికి మొదటి విడతలో 3,300 ఇందిరమ్మ ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.
మొదటి విడతలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాలకు 1,189



ఇళ్లు, బీసీలకు 1,674 ఇళ్లు, అగ్రవర్ణ పేదలకు 78 ఇళ్లు, మైనార్టీలకు 219 ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలాస్థానికనాయకులు,ప్రజాప్రతినిధు లు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో రాయికల్మండలఅభివృద్ధిఅధికారిచిరంజీవి ,గ్రామాలప్రజాప్రతినిధులు,నాయకులు అధికారులుతదితరులుపాల్గొన్నారు.

## అల్లిపూర్ పాక్స్ చైర్మెన్ తంగెల్లా రమేష్,అనంతరం,కల్లెడ గ్రామాలలో ఆయాకుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్ ) చైర్మన్ తంగెల్లా రమేశ్ తల్లి తంగెల్లా లక్ష్మీదేవి మృతి చెందడంతో, కిష్టంపేట గ్రామం స్వగృహానికి వెళ్లిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మీదేవి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



అలాగే అనంతరం గ్రామానికి చెందిన జంగ చిన్న గంగన్న, కల్లెడ గ్రామానికి చెందిన అంకతిలచ్చాన్న గుండెపోటుతో మృతి చెందగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య లు ఆయా గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యుల పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,ఆత్మ చైర్మన్ కాట్పల్లి గంగారెడ్డి,రాయికల్ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీనాయకులు,సర్పంచులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తుల్జా భవాని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

చింతపల్లి మండల పరిధిలోని ఎర్రమట్టి తండాలో శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ... పవిత్రమైన దసరా పండుగ శరన్నవరాత్రుల సమయంలో ఎర్రమట్టి తండాలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం చాలా శుభపరిణామమని కొనియాడారు. భవానీ మాత దివ్యఆశీస్సులతోప్రజలందరూఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాల నడుమ



వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో గ్రామాలు, తండాలు సుభిక్షంగా ఉంటాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నమాజీ సర్పంచ్ జ్యోతి చందర్ నాయక్, జైపాల్ నాయక్, ఆలయ పూజారి మున్యా నాయక్, సక్రు నాయక్, గాంస్య బావోజి, వార్డు సభ్యులు జైపాల్ నాయక్, జగ్నా బాణవత్, శ్రీను నాయక్, నరేష్, బాణావత్ హరి



నాయక్, పర్శ్య నాయక్, సుమన్, జయ బాణావత్, రాజు, కిషన్, రవీందర్, భీముడు నాయక్ తో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం,అక్టోబర్,15, 2026
www.trinetnews.com

# స్థానికసంస్థఎన్నికలరిజర్వేషన్లలో అన్ని వర్గాలకు అవకాశం



**పల్లె పండుగ 3.0లో కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్లు**
**కోవూరులో పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:

కూటమి ప్రభుత్వంలో రానున్న స్థానిక సంస్థల రిజర్వేషన్లలో అన్ని కేటగిరీలకు సమపాళ్లలో సీట్లను కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం కోవూరులో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా బీసీలకు మహిళలకు పెద్దపీట వేశారని, అలాగే మిగిలిన వారికి సైతం ఎక్కడ తారతమ్యం లేకుండా కేటాయించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు అయితే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు,ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. గ్రామాలలో 10 కోట్ల మేర పల్లె పండుగలో భాగంగా నిధులు కేటాయించారని వాటిలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.
అదేవిధంగా మిగిలిన డ్రైనేజీలు సమస్యలు వంటివి కూడా పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధిని సంక్షేమాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలు ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని దానిని ప్రజలు గమనించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరులో అభివృద్ధి జాతర

- 4 కోట్లతో పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి నారాయణ
- డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్.. నెల్లూరును దోమలు లేని నగరంగా మారుస్తాం: మంత్రి నారాయణ
- రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు 50 వేల కోట్లు
- సీఎం చంద్రబాబు పాలనపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు
- జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి.. నెల్లూరు సిటీలో జోరుగా అభివృద్ధి పనులు



ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర జోరుగా సాగుతుండగా, నేడు 9 డివిజన్లలో 4 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించారు.
**ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ..**
కూటమి కమిటీ చర్చలు పూర్తయిన తర్వాతే అభ్యర్థుల ప్రకటన ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకంగా 50 వేల కోట్లు మంజూరు చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వం కూడా ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాల్టీల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం రాజకీయ కక్షతో ఆపేసిన అభివృద్ధి పనులన్నింటినీ ఇప్పుడు తిరిగి ప్రారంభించామని పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడంతో పాటు, సంగం బ్యారేజీ నీటిని అందిస్తామని, అలాగే 800 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని, జూన్ 12 నాటికి ఆ పనులన్నీ పూర్తి చేసి నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పక్కాగా నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,కార్పొరేషన్ ఎస్ఈ జానీ,హెల్త్ ఆఫీసర్ దినేష్ కుమార్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,మాజీ జెడ్పీటీసీ

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహణ
## హాజరైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ గారు





ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించారు.
ఈ ఆధ్యాత్మిక వేడుకకు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.
ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించి,వేదపండితులమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు.
అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..
గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావం, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు.
ధార్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య పరస్పర సత్సంబంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు.
పంచముఖ ఆంజనేయ స్వామివారి దివ్య ఆశీస్సులతో గౌరిపల్లి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన మనసారా ఆకాంక్షించారు.
ఈ మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని

# వైసీపీకి ఓటమి భయం అందుకే ఆరాటం: మంత్రి నారాయణ ఫైర్

- చట్టప్రకారమే ఎన్నికల ప్రక్రియ
- రోస్టర్ ప్రకారమే రిజర్వేషన్లు.
- టీవీ లైవ్‌ల కోసమే వైసీపీ ఆరాటం
- మంచి చేసేవారికే ఓటేయండి: మంత్రి నారాయణ

ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:




మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న అర్థం పర్థం లేని ఆరోపణలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి చట్టప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బీసీ కోటాలో పోటీ చేయాలనుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు మార్చలేదని, రోస్టర్ ప్రకారమే మేయర్ స్థానం ఓసీ జనరల్‌గా ఖరారైందని తెలిపారు. తన నియోజకవర్గంలోనూ పలు డివిజన్ల రిజర్వేషన్లు మారినా తాము జోక్యం చేసుకోలేదని, ఓటమి భయంతోనే వైసీపీ ఉనికి కోసం ఆరాటపడుతోందని ధ్వజమెత్తిన మంత్రి, కేవలం టీవీలలో లైవ్‌లు మరియు పేపర్లలో ఉండాలనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో,

# బాపూజీ కలలుగన్న స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
## భీమవరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ







ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:

అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని దీవించాలని, బాపూజీ కలలుగన్న స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం భీమవరంలో హైబ్రిడ్ యాన్యుటి మోడల్ లో భాగంగా 19వ వార్డు నాచువారి సెంటర్ లో సీసీ రోడ్డు శంకుస్థాపన, ఎఫ్ సిఐ గోడౌన్ రైల్వే అండర్ పాస్ నుండి విస్సా కోడేరు వంతెన డౌన్ వరకు రిటైనింగ్ వాల్, సీసీ రోడ్డు శంకుస్థాపన, 34వ వార్డు రామాలయం వరకు సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. భీమవరం నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, మిగిలి ఉన్న పనులు కూడా దశలు వారీగా పూర్తి చేస్తామని అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చెయ్యాలనిఅధికారులను,కాంట్రాక్టర్లనుఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమం, పిల్లలు భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు.
కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పక్కాగా అమలు చేయాలి
## జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశం

ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:



బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు.
మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ అధ్యక్షతన బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో (హెచ్‌సీఎఫ్‌లు) బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలపకుండా, వ్యర్థాలు ఉత్పత్తి అయిన ప్రదేశంలోనే నిర్దేశిత రంగుల కోడ్‌కు అనుగుణమైన సంచులు, కంటైనర్లలో వేర్వేరుగా సేకరించాలని స్పష్టం చేశారు.
ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలను సురక్షితంగా నిర్వహించడం, తగిన విధంగా నిల్వ చేయడం, అధీకృత కామన్ బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (సీబీడబ్ల్యూటీఎఫ్)కి సకాలంలోఅప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
అన్ని ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించడం, నిబంధనలకు అనుగుణంగా సురక్షితంగా రవాణా చేయడం, శుద్ధి చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో తుది నిర్వహణ చేపట్టడం వంటి బాధ్యతలను సంబంధిత అధీకృత సంస్థ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.
బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.
ఈ ప్రక్రియలో సంబంధిత సిబ్బందికి తగిన అవగాహన కల్పించడం,రికార్డులనుసక్రమంగా నిర్వహించడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టడం అత్యంత ముఖ్యమన్నారు.
బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్త, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు లేదు నీళ్లు లేవు ప్రభుత్వ స్పందన లేదు రైతుకు దిక్కులేదు అన్నదాతల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
## ఎకరాకు 1 లక్ష రూపాయల పరిహారం అందించాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డిమాండ్



ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:

పచ్చగా కళకళలాడాల్సిన వరి పొలాలు, కరెంటు లేక...నీళ్లులేక.. ఎండిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం రోజున కద్తాల్ మండల కేంద్రంలోపలువ్యవసాయపొలాలను పరిశీలించారు , అదేవిధంగా తాను నాటిన ఐదెకరాల వరి పంట కరెంటు లేక ఎండిపోవడం దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు .ఎంతో కష్టపడి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి పంటకు సాగునీరు అందక, మరోవైపు విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.
పంట చేతికొచ్చే సమయంలో ఎదురవుతున్న ఈ పరిస్థితులు తమను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని అన్నారు. వరి పంటలకు కీలకమైన సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి లభ్యత ఎంతో అవసరమని, అలాంటి సమయంలో సరైన సరఫరా లేకపోవడం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు ఇంకోవైపు విద్యుత్ సమస్యలు, ప్రభుత్వ అసమర్థత తమను కుంగదీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎండిపోతున్న పంటలను కాపాడి, అన్నదాతలకు న్యాయం చేయాలని అదేవిధంగా వీరన్న ఎండిపోయిన

# మల్లాయపాలెంలో రూ.36 లక్షలతో నిర్మించిన
## విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన....ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం....
గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలను పరిశీలించారు.
అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేస్తున్నకార్మికులను ఎమ్మెల్యే రాము సన్మానించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యం, పరిశుభ్రమైన పరిసరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండటం వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు.
గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.
ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎండి రషీద్ బేగ్, సమ్మెట బ్రహ్మాజీ, వర్రె నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు,మల్లాయపాలెం నాయకులు:- మహమ్మద్ ఇషాక్, షేక్ నూర్ అహ్మద్, జానీ భాష, ఖాదర్, అబ్దుల్లా బేక్, మహమ్మద్ వజీర్, జే.ఎస్.పి. జబీ ఖాన్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పోలవరం పనులను పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు

## ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణంపై ఆరా..

## ఇప్పటివరకు పనులపై సంతృప్తి



**పోలవరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 14:**

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులను అంతర్జాతీయ నిపుణుల బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌లోని గ్యాప్–1, గ్యాప్–2 ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన నిపుణులు.. అనంతరం జీ హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ పనులను వీక్షించారు. ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాల పురోగతిని రాష్ట్ర జలవనరుల శాఖ, మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ప్రతినిధులు వారికి వివరించారు. ఛాయాచిత్రాల ప్రదర్శన ద్వారా ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులను తెలియజేశారు. వీరి పర్యటన సమయంలో కొద్దిసేపు వర్షం కురిసింది. తొలిరోజు పర్యటన అనంతరం నిర్వహించిన సమీక్షలో ఇప్పటివరకు జరిగిన పనుల పట్ల నిపుణులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

**తొలుత సమీక్ష.. ఆపై క్షేత్రస్థాయి పరిశీలన**

ఢిల్లీ నుంచి రాజమహేంద్రవరం చేరుకున్న అంతర్జాతీయ నిపుణులు, కేంద్ర జలశక్తి శాఖకు చెందిన వివిధ విభాగాల అధికారులు అక్కడి నుంచి పోలవరం ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకున్నారు. వారికి పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, ఎంఈఐఎల్ ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం పీపీఏ సీఈఓ సంజీవ్ వోహ్రా అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పర్యటనల్లో నిపుణులు చేసిన సూచనలు, సలహాల మేరకు చేపట్టిన చర్యలు, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని అధికారులు వారికి వివరించారు.

**ఎనిమిదో విడత పర్యటన**

పోలవరం ప్రాజెక్టును ఇప్పటికే ఏడు విడతల్లో సందర్శించిన అంతర్జాతీయ నిపుణుల బృందం ప్రస్తుతం ఎనిమిదో విడత పర్యటనలో భాగంగా ప్రాజెక్టు పనులను పరిశీలిస్తోంది. ఈ ఏడాది మే నెలలోనూ నిపుణుల బృందం పోలవరాన్ని సందర్శించింది. గతంలో ఇచ్చిన సూచనలు, సలహాలను అమలు చేసిన తీరు, వాటి ఆధారంగా చేపట్టిన పనుల పురోగతిని ప్రస్తుత పర్యటనలో పరిశీలిస్తోంది. అంతర్జాతీయ నిపుణులు, కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం పర్యటన ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగనుంది.

**సమావేశంలో పాల్గొన్నవారు**

ఈ సమావేశంలో అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, గ్లాన్‌ఫ్రాంకో డి సిక్కో, సీన్ హించ్‌బెర్గర్, డేవిడ్ పాల్ పాల్గొన్నారు. కేంద్ర జలసంఘం డిజైన్స్ విభాగం చీఫ్ ఇంజినీర్ సరబ్జిత్ సింగ్ బక్షి, పీపీఏ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం, ఉప సంచాలకుడు ఏ. ప్రవీణ్, చీఫ్ ఇంజినీర్ ఎం. రమేష్‌కుమార్, సహాయ సంచాలకుడు సీహెచ్ సంజీవ్, నేషనల్ వాటర్ సిస్టం డైరెక్టర్ పన్నీర్ సెల్వం, ఉప సంచాలకులు అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, సహాయ సంచాలకుడు హేమంత్ గౌతమ్ పాల్గొన్నారు. అలాగే సి ఎస్ ఎం ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు షాహిద్ నూర్, ఎం.కె. బాషా, ఉదయ్ భాను చక్రబోర్తి, వ్యాప్కోస్ జనరల్ మేనేజర్ కేపీఎస్ త్యాగీ, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, చీఫ్ ఇంజినీర్ కె. శేషుబాబు, ఎస్ఈలు పి. రామచంద్రరావు, డి. తిరుమలరావు, ఈఈలు డి. శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, కె. బాలకృష్ణమూర్తి, ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ ఏవీ గంగాధర్‌కుమార్, డీజీఎం మురళి పమ్మి, కోఆర్డినేటర్ ఠాగూర్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో బహిరంగ సభ

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ దసరా తర్వాత హైదరాబాద్‌లో రెండు లక్షల మందితో మార్చ్‌తో పాటు భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. దక్షిణాదిలో అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాల్లో సభలు నిర్వహించాలని పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. బుధవారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మహిళా జర్నలిస్టులను అవమానించారంటూ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చౌకబారు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు రాహుల్ గాంధీ షూ లేస్ కట్టారని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ మొలకెత్తడానికి మాజీ ప్రధాని వాజ్‌పేయ్, కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ కారణమని గుర్తు చేశారు. వాళ్లు లేకుంటే బీజేపీ మొలకెత్తేదా? అని వ్యంగ్యంగా అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తామంటే ఎట్లా? అంటూ కేంద్రంలో మోదీ ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ మతతత్వ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి తాము మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. సీజేపీ, ఇండియా కూటమి ఎవరికి వారే పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో భాషపై గౌరవం ఉండాలని టీపీసీసీ చీఫ్ చెప్పారు. గత 15 ఏళ్ల నుంచి ఆర్టీసీ ఎన్నికలు లేవని.. అందుకే వాటిని నిర్వహించామని తెలిపారు. ఓడినా గెలిచినా ఆ సంస్థ కార్మికుల శ్రేయస్సుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో విజయం కోసం సీరియస్‌గా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డితో పట్టబద్రుల ఎన్నికల సమావేశం ఉంటుందని అన్నారు. దీనికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని అన్నారు.ఎర్రవల్లిలో 45 ఎకరాలు ఎవరి కబ్జాలో ఉన్నాయో విచారణ జరుగుతుందని తెలిపారు. టీఆర్ఎస్ చీఫ్ కవిత.. తన ఫ్యామిలీ గురించి ఎక్కువ వాస్తవాలు చెబుతుందని గుర్తు చేశారు. కవిత మాట్లాడే వాస్తవాలు అన్ని ప్రజలకు అర్థమవుతున్నాయని చెప్పారు. ఫాంహౌస్‌ల మీద దాడి చేయాలన్నది తమ అభిమతం కాదని అన్నారు. నీతిమంతులమని చెప్పుకుంటున్న వాళ్ల గురించి ప్రజలకు అసలు విషయాలు తెలియాలని ఫాంహౌస్ విజిట్ అని వివరించారు.



అయోధ్య మందిరానికి భూమి పూజ చేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతున్నారంటూ బీజేపీ నేతలపై మండిపడ్డారు. రాముడికి రాజకీయాలకు ఏమిటి సంబంధమని ఆయన ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ చేసిన తప్పిదాలు ఆధారాలతో సహా బయట పడుతున్నాయని వివరించారు. 2029లో ఎవరు ఓడిపోతారో ప్రజలు చెబుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశం ప్రమాదంలో ఉందని తెలిపారు. బీజేపీ పాలనలో సామాన్యులకు ఏమి జరగలేదని చెప్పారు. సంపన్నులకు మాత్రమే లక్షల కోట్ల రూపాయిల రుణాలు మాఫీ చేశారని వివరించారు.

బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న సింగరేణి గర్జనకు అర్థం లేదని మండిపడ్డారు. సింగరేణి కార్మికులకు సంస్థ ఫలాలు తాము ఇస్తున్నామని తెలిపారు. ఎల్ నినో అనేది ప్రకృతి ప్రభావమని వివరించారు. 10 ఏళ్లు కేసీఆర్ ప్రతి దాన్ని రాజకీయం చేశారని చెప్పారు. కేసీఆర్ సెంటిమెంటును రెచ్చగొట్టి టైం పాస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీతో గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడ్డవారికి న్యాయం జరగాలనే కార్పొరేషన్ పదవులు ఆలస్యం అవుతున్నాయని వివరించారు. దసరా నాటికి వాటిని భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# దక్షిణ హిందూ మహాసముద్ర మత్స్య ఒప్పందంలో భారత్ చేరికకు ఆమోదం

**అంతర్జాతీయ జలాల్లో చేపల వేటకు విస్తృత అవకాశాలు**

**విలువైన సముద్ర వనరుల వినియోగం.. మత్స్య నిర్వహణలో పెరగనున్న భాగస్వామ్యం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14, ట్రైనెట్ న్యూస్:**

దక్షిణ హిందూ మహాసముద్ర మత్స్య ఒప్పందం (ఎస్ఐఓఎఫ్ఏ)లో భారత్ చేరేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రపంచ మత్స్య వనరుల నిర్వహణలో భారత్ పాత్రను బలోపేతం చేయడంతోపాటు అంతర్జాతీయ జలాల్లో భారత మత్స్య నౌకలకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా ఈ నిర్ణయం కీలకంగా నిలవనుంది.

కేంద్ర ప్రభుత్వం 2025 డిసెంబర్‌లో జారీ చేసిన అంతర్జాతీయజలాల్లోమత్స్య వేట మార్గదర్శకాలకు కొనసాగింపుగాఈ చర్య చేపట్టింది. ఎస్ఐఓఎఫ్ఏ పరిధిలో విలువైన సముద్ర వనరులను సుస్థిరంగా వినియోగించుకునేందుకు, భారత మత్స్య నౌకల కార్యకలాపాలనుఅంతర్జాతీయజలాలకువిస్తరించేందుకు ఈ ఒప్పందం ప్రాంతీయ కార్యాచరణ చట్రాన్ని అందించనుంది. దేశ ఆర్థిక, శాస్త్రీయ, వ్యూహాత్మక ప్రాధాన్యాలకు అనుగుణంగా నీలి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడనుంది.

ఈ ఒప్పందంలో చేరికతో భారత పతాకం కలిగిన మత్స్య నౌకలు, సంస్థలు ఎస్ఐఓఎఫ్ఏ పరిధిలో అనుమతులకు లోబడి స్క్విడ్‌లు, టూత్‌ఫిష్, అల్ఫోన్సినోతోపాటు ఇతర వలసేతర మత్స్య జాతులనువేటాడేందుకుఅవకాశ ంలభించనుంది .సముద్ర వనరులపై శాస్త్రీయ అవగాహన పెంపు, సుస్థిర మత్స్య వేట, మత్స్య నిల్వల శాస్త్రీయ అంచనాల్లో ఇతర భాగస్వామ్య పక్షాలతో భారత్ కలిసి పనిచేయనుంది. అక్రమ, నివేదించని, నియంత్రణలేని మత్స్య వేటను అరికట్టేందుకు కూడాఈభాగస్వామ్యందోహదపడనుంది.ఎస్ఐఓఎఫ్ఏ ఆమోదించిన, త్వరలో అమల్లోకి రానున్న అంతర్జాతీయ జలాల్లో నౌకలపైకి ఎక్కి తనిఖీలు నిర్వహించే పథకం (హెచ్ఎస్‌బీఐ)లో భారత్ చురుకుగా పాల్గొనేందుకు వీలు కలగనుంది. ఇది దేశ ప్రాంతీయ వ్యూహాత్మక ప్రాధాన్యాలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు తీర భద్రతను బలోపేతం చేయనుంది.ప్రస్తుతం భారత్ ఈ ఒప్పందంలో సహకార ఒప్పందేతర పక్షం (సీఎన్‌సీపీ)గా కొనసాగుతోంది. దీంతో శాస్త్రీయ కమిటీ, నిబంధనల అనుసరణ కమిటీ వంటి కీలక విభాగాల్లో నిర్ణయాల ప్రక్రియలో పరిమిత భాగస్వామ్యమే ఉంది. ఒప్పంద పక్షంగా చేరిన తర్వాత ఈ కమిటీల్లో పూర్తిస్థాయిలో పాల్గొనే అవకాశం లభించనుంది. శాస్త్రీయ సమాచారం, పరిశోధన కార్యక్రమాలు, మత్స్య నిల్వల అంచనాలను పొందేందుకు కూడా మార్గం సుగమం కానుంది.ఈ నిర్ణయం భారత మత్స్యకారులు, పారిశ్రామికవేత్తలకు కొత్త వేట అవకాశాలను కల్పించనుంది. సముద్ర వనరుల దీర్ఘకాలిక పరిరక్షణకు, భారత మత్స్యకార సమాజాల జీవనోపాధికి సుస్థిర మత్స్య వేట పద్ధతులు తోడ్పడనున్నాయి.

# బహుళ రాష్ట్ర సహకార సంఘాలకు కొత్త ఆడిట్ విధానం

**-పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ పెంపునకు కేంద్రం చర్యలు**

**-తొలి దశలో రూ.1,000 కోట్ల పరిమితి దాటిన సంఘాలకు అమలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14, ట్రైనెట్ న్యూస్:**

బహుళ రాష్ట్ర సహకార సంఘాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనను బలోపేతం చేసేందుకు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కొత్త ఆడిట్ నివేదిక విధానాన్ని తప్పనిసరి చేసింది. ఇందుకోసం 'బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఆడిటర్ నివేదిక ఉత్తర్వులు--2026' (ఎంఎస్‌సీఏఆర్ఓ--2026)ను రూపొందించింది. సహకార సంఘాల సభ్యుల నిధులకు రక్షణ కల్పించడం, ఆర్థిక సమస్యలను ముందుగానే గుర్తించడం ఈ విధానం ప్రధాన లక్ష్యాలు.

ప్రధాని నరేంద్ర మోదీ 'సహకారంతో సమృద్ధి' దార్శనికతకు అనుగుణంగా, కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఈ చర్య చేపట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. బహుళ రాష్ట్ర సహకార సంఘాల సవరణ చట్టం--2023లోని సెక్షన్ 73(6) ప్రకారం కేంద్రానికి లభించిన అధికారాల మేరకు ఈ విధానాన్ని రూపొందించింది. భారతీయ రిజర్వ్ బ్యాంకు, భారత చార్టర్డ్ అకౌంటెంట్ల సంస్థ, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌తోపాటు బహుళ రాష్ట్ర సహకార సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుంది.కార్పొరేట్ రంగంలో అమల్లో ఉన్న కంపెనీల ఆడిటర్ నివేదిక ఉత్తర్వుల తరహాలో సహకార సంఘాలకు ఏకరీతి, నిర్దిష్ట నిర్మాణంతో కూడిన, ముప్పు ఆధారిత ఆడిట్ నివేదిక వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఆర్థిక వ్యవహారాలు, పరిపాలన, పాలకవర్గ నిర్వహణ, చట్టపరమైన నిబంధనల అనుసరణపై ఆడిటర్లు ప్రామాణిక నమూనాలో 'అవును లేదా కాదు' సమాధానాలతోపాటు సంబంధిత వ్యాఖ్యలను నమోదు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల నివేదికల్లో ఏకరూపత పెరిగి, అవకతవకలను గుర్తించడం సులభతరం కానుంది.ఆడిట్ పరిశీలనల ఆధారంగా అధిక ఆర్థిక లేదా పాలనాపరమైన ముప్పు ఉన్న సంఘాలను కేంద్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ (సీఆర్‌సీఎస్) గుర్తించేందుకు ఈ విధానం తోడ్పడనుంది. అవసరమైన సంఘాలపై ప్రత్యేక తనిఖీలు, విచారణలు చేపట్టడం, సకాలంలో దిద్దుబాటుచర్యలు తీసుకోవడం సాధ్యమవుతుంది. నిరర్థక ఆస్తులు, గడువు దాటిన రుణాలు, ద్రవ్య లభ్యత, డిపాజిట్లు, అడ్వాన్సులు, రుణ చెల్లింపుల్లో వైఫల్యాలు, అప్పుల వివరాలను క్రమబద్ధంగా నివేదించాల్సి ఉంటుంది. తద్వారా ఆర్థిక ఒత్తిడిని ప్రారంభ దశలోనే గుర్తించి, తీవ్ర సమస్యలుగా మారకముందే పరిష్కార చర్యలు చేపట్టవచ్చు.

సభ్యుల నిధుల రక్షణకు పెట్టుబడులు, నిధుల వినియోగం, వాటా మూలధనం, సభ్యత్వ రికార్డులు, అవసరమైన చట్టబద్ధ అనుమతులను స్వతంత్రంగా ధ్రువీకరించేలా ఆడిట్ నిబంధనలు రూపొందించారు. పాలకవర్గ కూర్పు, డైరెక్టర్ల అర్హతలు, అనర్హతలు, వార్షిక సర్వసభ్య సమావేశాలు, బోర్డు సమావేశాల నిర్వహణ, చట్టబద్ధ కమిటీల పనితీరు, సంబంధిత పక్షాలతో లావాదేవీలపైనా పరిశీలన ఉంటుంది.

ప్రామాణిక ఆడిట్ సమాచారాన్ని సీఆర్‌సీఎస్ పోర్టల్‌తో అనుసంధానించడం ద్వారా సాంకేతిక ఆధారిత పర్యవేక్షణను మెరుగుపరచాలని మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అనుసంధానం స్వయంచాలక పరిశీలన, నియంత్రణ డ్యాష్‌బోర్డులు, ముప్పు స్థాయి అంచనా, కృత్రిమ మేధ ఆధారిత విశ్లేషణలకు వీలు కల్పించనుంది.

వర్తించే సంఘాల్లో సైబర్ భద్రత, మనీలాండరింగ్ నిరోధక నిబంధనల అమలును కూడా ఆడిట్‌లో పరిశీలిస్తారు. అనుమానాస్పద లావాదేవీల నివేదికలు, ఖాతాదారుల గుర్తింపు ప్రక్రియ, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిర్దేశిత డైరెక్టర్లు, ప్రధాన అధికారుల నియామకానికి సంబంధించిన నిబంధనల అనుసరణను తనిఖీ చేస్తారు.

సంఘాలు తమ అంతర్గత వ్యవస్థలు, ప్రక్రియలను మెరుగుపరచుకునేందుకు వీలుగా కొత్త విధానాన్ని దశలవారీగా అమలు చేయనున్నారు. తొలి దశలో సంబంధిత ఆర్థిక ప్రమాణాల్లో రూ.1,000 కోట్ల పరిమితి దాటిన పెద్ద సంఘాలకు అమలు చేస్తారు. దీర్ఘకాలంలో నిర్దేశిత ఆర్థిక ప్రమాణాల్లో రూ.50 కోట్ల పరిమితి దాటిన బహుళ రాష్ట్ర సహకార సంఘాలకు విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. చిన్న సంఘాలు మెరుగైన నివేదిక అవసరాలకు సిద్ధమయ్యేందుకు అదనపు సమయం లభించనుంది.

# నాణ్యతా ప్రమాణాలతోనే వికసిత భారత్

**స్వచ్ఛ ఇంధన పరివర్తనలో ప్రమాణాల పాత్ర కీలకం: ప్రహ్లాద్ జోషి**

**వెండి శుద్ధి కేంద్రాలకు బీఐఎస్ ధ్రువీకరణ పథకం ప్రారంభం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14, ట్రైనెట్ న్యూస్:**

దేశంలోనాణ్యతా వ్యవస్థను బలోపేతం చేయడం, స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని వేగవంతం చేయడం,వినియోగదారులభద్రతనుపెంపొందించడం లక్ష్యంగా భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) పలు కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం--2026 సందర్భంగా న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ వేడుకలో వెండి శుద్ధి కేంద్రాలు, నాణేల తయారీ కేంద్రాల కోసం కొత్త ధ్రువీకరణ పథకాన్ని ఆవిష్కరించింది. సుస్థిర వ్యవసాయం, తయారీ రంగాలకు ప్రమాణీకరణ మార్గసూచితోపాటు నూతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన ఆధారిత రవాణా, సంప్రదాయ వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాలకు సంబంధించిన కొత్త భారతీయ ప్రమాణాలను విడుదల చేసింది.

కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా వికసిత భారత్ సాధనలో నాణ్యతకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. దేశ ఇంధన రంగ పరివర్తనలో బీఐఎస్ రూపొందిస్తున్న భారతీయ ప్రమాణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది 'మెరుగైన ప్రపంచం కోసం ఉమ్మడి దార్శనికత: సుస్థిరాభివృద్ధి లక్ష్యం–7, స్వచ్ఛమైన, అందుబాటు ధరల్లో ఇంధనం' అంశంతో వేడుకలు నిర్వహించారు.

కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ మాట్లాడుతూ, ప్రతి పౌరుడి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ప్రమాణాలు కీలకమని అన్నారు. దేశంలో నాణ్యతా వ్యవస్థ విస్తరణకు బీఐఎస్ చేస్తున్న కృషిని అభినందించారు. కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా మాట్లాడుతూ, పారిశ్రామిక వృద్ధితోపాటు వినియోగదారుల ప్రయోజనాలకు రక్షణ కల్పించేలా కొత్త రంగాలకు ప్రమాణాల రూపకల్పనను విస్తరించాలని సూచించారు.

వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే మాట్లాడుతూ, ప్రభుత్వ కొనుగోళ్లు, నియంత్రణ ప్రక్రియల్లో ఏకరూపత, స్థిరత్వం సాధించేందుకు ప్రమాణీకరణ అవసరమని పేర్కొన్నారు. పటిష్ఠమైన పరీక్షలు, డిజిటల్ పర్యవేక్షణ, ప్రమాణాలకు అనుగుణత నిర్ధారణ ద్వారా వినియోగదారులకు ముందస్తు రక్షణ కల్పించాలని అన్నారు.

బీఐఎస్ డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్ మాట్లాడుతూ, ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక బలోపేతానికి ప్రమాణాలు దోహదపడతాయని తెలిపారు. ప్రమాణాల రూపకల్పన, వాటిని సంబంధిత వర్గాలకు అందుబాటులో ఉంచే ప్రక్రియలను పూర్తిగా డిజిటలీకరించిన ప్రపంచంలోని తొలి జాతీయ ప్రమాణాల సంస్థల్లో బీఐఎస్ ఒకటిగా నిలిచిందన్నారు. వ్యాపార సౌలభ్యం కోసం చేపట్టిన సంస్కరణలను వివరించారు.

**వెండి కడ్డీలు, నాణేలకు స్వచ్ఛత భరోసా**

ప్రస్తుతం అమల్లో ఉన్న బంగారం శుద్ధి కేంద్రాల పథకం తరహాలో వెండి స్వచ్ఛతకు జాతీయ స్థాయి ధ్రువీకరణ వ్యవస్థను కొత్త పథకం ద్వారా ఏర్పాటు చేయనున్నారు. వెండి కడ్డీలు, నాణేలకు నిర్దిష్ట స్వచ్ఛత భరోసా, హాల్‌మార్కింగ్ సదుపాయం కల్పించనున్నారు.

ఐఎస్ 2112:2025 ప్రమాణానికి చేసిన సవరణ ప్రకారం, ప్రతి వెయ్యి భాగాల్లో 999.9, 999.5, 999.0 స్వచ్ఛత కలిగిన వెండి కడ్డీలు, నాణేలను ప్రమాణం పరిధిలో చేర్చారు. బీఐఎస్ లైసెన్సు పొందిన వెండి శుద్ధి కేంద్రాలు, నాణేల తయారీ కేంద్రాలు వీటికి హాల్‌మార్క్ వేయవచ్చు.

సంబంధిత కేంద్రాల సాంకేతిక సామర్థ్యం, శుద్ధి ప్రక్రియలు, పరీక్షా మౌలిక సదుపాయాలను పరిశీలించిన అనంతరం బీఐఎస్ లైసెన్సులు మంజూరు చేస్తుంది. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వెండి కడ్డీలు, నాణేలపై అధికారిక హాల్‌మార్క్ ముద్రించేందుకు అనుమతిస్తుంది.

ఈ హాల్‌మార్క్‌లో బీఐఎస్ ప్రమాణ చిహ్నం, SILVER పదం, స్వచ్ఛత స్థాయి, తయారీదారు గుర్తింపు చిహ్నం, ఉత్పత్తి బ్యాచ్‌ను గుర్తించేందుకు ప్రత్యేక క్రమసంఖ్య ఉంటాయి. తద్వారా వెండి ప్రామాణికతను నిర్ధారించడంతోపాటు సరఫరా వ్యవస్థలో దాని మూలాలను గుర్తించడం సాధ్యమవుతుంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం, అక్టోబర్,15, 2026
www.trinetnews.com

# తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు

# అచ్చంపేట ప్రాంతానికి నాకు 46 ఏండ్ల అనుబంధం ఉంది

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే అదృష్టంగా భావించేలాముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ......, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, రైతుల సంక్షేమం, మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను వివరించారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సంక్షేమం అనేది కేవలం కొన్ని వర్గాలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు చేరాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, రైతులకు అండగా నిలవడం, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు అందించడంతో పాటు విద్యుత్, వైద్యం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ప్రజల జీవన ప్రయాణంలోని వివిధ దశల్లో ప్రభుత్వ సహకారం అందేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడం, ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడంలో పేదలకు వెసులుబాటు కలగడం వంటి అంశాలకు సంక్షేమ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన వివరించారు. ఆహార భద్రత నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రైతుల సంక్షేమం నుంచి మహిళల ప్రయాణ సౌకర్యాల వరకు పలు రంగాల్లో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

ప్రజలకు అందించే సంక్షేమ ప్రయోజనాలు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో సుమారు 1.10 కోట్ల కుటుంబాలు ఉండగా, వాటిలో 1.06 కోట్ల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలోని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కుటుంబాలపై నిత్యావసరాల ఖర్చు భారం తగ్గించడంతో పాటు ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

సన్న బియ్యం పంపిణీ ద్వారా 1 కోటి ఆరు లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు.

ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల పేద కుటుంబాలు నాణ్యమైన వైద్యసేవలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం అందిస్తున్నామని చెప్పారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా వైద్య ఖర్చుల విషయంలో భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని



వివరించారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్యరంగంలో ప్రజలకు అవసరమైన సేవలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.

సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని వెల్లడించారు. వృద్ధాప్యం, దివ్యాంగత్వం, ఇతర అర్హతలకు సంబంధించిన పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడకుండా లబ్ధిదారులు తమకు అవసరమైన కొన్ని ఖర్చులను నిర్వహించుకునేందుకు పింఛన్లు తోడ్పడతాయని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు గౌరవప్రదమైన జీవనం అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతని ఆయన అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులకు రైతు బీమా పథకానికి సంబంధించిన నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని, రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం అవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కుటుంబాలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని తెలిపారు.

రాష్ట్రంలో 53 లక్షల మందికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉండటం కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమని తెలిపారు.

విద్యుత్ అనేది గృహావసరాలతో పాటు విద్య, ఉపాధి, చిన్న వ్యాపారాలు, వ్యవసాయం తదితర రంగాలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, వైద్య అవసరాలు, వ్యాపార కార్యకలాపాలు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ప్రయాణాలు సాగించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇటువంటి సందర్భాల్లో ప్రయాణ ఖర్చుల భారం తగ్గించడం ద్వారా మహిళలకు కొంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, వారి ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాల్లో ఒకటని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 76 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు.

యువతకు ఉపాధి లభించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలగడంతో పాటు సమాజంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చదువుకున్న యువత తమ నైపుణ్యాలను ఉపయోగించుకునేందుకు తగిన అవకాశాలు లభించడం అవసరమని అన్నారు.. యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉద్యోగాల ద్వారా యువత స్వయం సమృద్ధి సాధించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయం, గృహావసరాలు, విద్య, వైద్యం, చిన్న పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు సజావుగా సాగేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవసరమని తెలిపారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి

విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం తనకు ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు.

ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ద్వారా స్థానిక విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటు లభించనుంది. ప్రాంతీయ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అవసరమైన వ్యవస్థలను అభివృద్ధి చేయడం గ్రామీణ ప్రాంతాల పురోగతికి కీలకమని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం, రైతులకు భరోసా కల్పించడం, మహిళలకు సౌకర్యాలు కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు అందించడం వంటి అంశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలకమని తెలిపారు.

ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు ఆర్థిక భరోసా, రైతుల అభ్యున్నతి, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

అచ్చంపేట నియోజకవర్గం ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉండేదని రానున్న రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ఒక మంచి జంక్షన్ గా మారబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

?రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందని కుటుంబం లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,64,431 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడించారు. ఈ లెక్కలపై ఎవరితోనైనా చర్చించేందుకు, ఎలాంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి రూపాయిని వారి అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని, జిల్లాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, నదులు, ఖనిజ సంపద, మానవ వనరుల ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. అచ్చంపేట ప్రాంతాన్ని ప్రధాన రవాణా కూడలిగా అభివృద్ధి చేయడంతోపాటు, పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.

**ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు**

రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.60 నుంచి రూ.70 వరకు ఉన్నప్పటికీ, పేదలకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని, 71.40 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్‌లో రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు.

?రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు 76 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. ఏడు లక్షల మంది పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కేవలం అచ్చంపేట నియోజకవర్గంలోనే 7,300 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ ఇస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో చదువుతున్న సుమారు 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో, నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికీ వర్తించేలా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని వెల్లడించారు.

**రహదారులకు రూ.90 వేల కోట్లు**

తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భారీగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, క్లస్టర్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులపై దృష్టి సారించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. నదులు, ఖనిజ సంపద, వ్యవసాయం, పర్యాటకం, మానవ వనరులను సమర్థంగా వినియోగించుకొని జిల్లాలవారీగా ఆర్థిక ప్రగతిని సాధిస్తామని స్పష్టం చేశారు.

**అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం**

?అచ్చంపేట నియోజకవర్గంతో తనకు 1980 నుంచి విడదీయలేని అనుబంధం ఉందని భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తన సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు ఈ ప్రాంతం నుంచి పార్లమెంటుకు పోటీ చేసిన రోజుల నుంచి ఇక్కడి గ్రామాలతో తనకు పరిచయం ఉందని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి ఈ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో పర్యటించానని, ప్రజల సమస్యలను దగ్గరగా చూశానని తెలిపారు.

గతంలో ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం విద్యుత్ శాఖ తన వద్ద ఉండటంతో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇప్పటికే 1,219 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 403 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశామని, 5 వేల కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. ఈ పనుల కోసం ఇప్పటికే సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు.

**ఎకో టూరిజంతో స్థానికులకు ఉపాధి**

అచ్చంపేట ప్రాంతంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్లు, కృష్ణానదిపై వంతెనలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందుతున్నాయని తెలిపారు. వీటి ద్వారా అచ్చంపేటను ప్రధాన రవాణా కూడలిగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.

?మన్ననూరు, నల్లమల అటవీ ప్రాంతాలకు ఉన్న సహజ సౌందర్యం, వన్యప్రాణుల సంపదను పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక గిరిజన కుటుంబాలు, రైతులు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్థానికంగా వసతి, ఆతిథ్యం, రవాణా, ఇతర సేవల ద్వారా కుటుంబాలకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలను గుర్తించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు, నిధులు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

**ప్రజల సమస్యలే ప్రభుత్వ ప్రాధాన్యాలు**

గతంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పర్యటించిన రోజులను భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. 2023 మే 31న లింగాల మండలం అంబటపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలోని సుమారు 42 గ్రామాల్లో 130 కిలోమీటర్ల మేర నడిచామని తెలిపారు.

?ఆ సమయంలో ప్రజలు పెన్షన్లు, గ్యాస్, పోడు భూములు, విద్యుత్ బిల్లులు, సాగునీరు వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టును సందర్శించినప్పుడు పనులు పూర్తి చేసి నీటిని అందిస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. నక్కలగండి ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలనే అంశాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని తెలిపారు. ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలను మరిచిపోకుండా, రాష్ట్ర ఆదాయానికి అనుగుణంగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 20 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత నెలకొన్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతోందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీరు, సాగునీరు, విద్యుత్ లభ్యతకు సంబంధించిన సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.

రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని తెలిపారు.

డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో అచ్చంపేటలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.

గతంలో అచ్చంపేట నియోజకవర్గంలో లో-వోల్టేజీ సమస్యతోపాటు వర్షాలు, ఈదురుగాలులు వీచినప్పుడు విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడేదని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని వివరించారు. ఈ సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన సబ్‌స్టేషన్ల మంజూరుకు సహకరించారని తెలిపారు.

నియోజకవర్గంలో 14 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లతోపాటు, 220/33 కేవీ, 132/33 కేవీ సామర్థ్యాలతో మరో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ విద్యుత్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందని, లో-వోల్టేజీ సమస్యలు తగ్గడంతోపాటు విద్యుత్ అంతరాయాల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు రానున్న 5 దశాబ్దాల పాటు నియోజకవర్గ విద్యుత్ అవసరాలకు తోడ్పడతాయని పేర్కొన్నారు.

అచ్చంపేట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి, సుమారు 500 ఎకరాల్లో పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకరిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చంపేటలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న తన విజ్ఞప్తికి స్పందించి, కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహ, గ్రామ సర్పంచ్ మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2026వ ఏడాదికి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం అవార్డును గెలుచుకున్న ప్రముఖ టాలీవుడ్ నటుడు ఆలీ...





టాలీవుడ్‌లో ఎన్నో అవార్డులు రివార్డులతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్న నటుడు ఆలీ. కమెడియన్‌గా క్యారెక్టర్ యాక్టర్‌గా టీవి హోస్ట్‌గా తన టాలెంట్‌ను నిరూపించుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు ఆలీ. 1100 సినిమాలకు పైగా నటించిన ఆయన ప్రస్తుతం క్యారెక్టర్ నటునిగా ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయన ప్రతిభను గుర్తించిన అబ్దుల్ కలాం ఫౌండేషన్ మరియు పర్వాజ్ మీడియా గ్రూప్ వారు 2026 సంవత్సరానికిగాను బిగ్ ఎంటర్‌టైనర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఆలీకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన అవార్డుల వేడుకలో తెలుగు నటుడైన ఆలీ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ సహాయమంత్రి రామ్‌దాస్ అథవాలే చేతుల మీదుగా ఈ ప్రిస్టేజియస్ డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు తనను వరించటం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఆలీ. ఈ కార్యక్రమంలో సినిమా రంగానికే కాకుండా అనేక విభాగాల్లో పనిచేసిన నిపుణులకు అవార్డులను అందచేశారు అవార్డుల కమిటీవారు. నన్ను ఈ అవార్డుకి సెలెక్ట్ చేసిన కమిటీకి నా ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు ఆలీ

# విద్యుత్ రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై మేధోమథనం ఢిల్లీలో సీఈఏ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం 'విద్యుత్ ద్వార్' పోర్టల్, ట్రాన్స్‌మిషన్ ప్రణాళిక మార్గదర్శకాల ఆవిష్కరణ




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

భారత విద్యుత్ రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (సీఈఏ) నిర్వహిస్తున్న రెండురోజుల అంతర్జాతీయ సదస్సు, ప్రదర్శన బుధవారం ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని మానెక్‌షా సెంటర్‌లో 'భారత విద్యుత్ రంగాన్ని ఏఐ ఆధారితంగా తీర్చిదిద్దడం' అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యుదుత్పత్తి నుంచి వినియోగదారుల సేవల వరకు వివిధ దశల్లో ఏఐ అనువర్తనాలపై తొలిరోజు విస్తృత చర్చలు జరిగాయి.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్, ప్రహ్లాద్ జోషి తమ సందేశాలను అందించారు. ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రులు శ్రీపాద్ యెస్సో నాయక్, జితిన్ ప్రసాద, కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి పంకజ్ అగర్వాల్, సీఈఏ చైర్‌పర్సన్ ఘన్‌శ్యామ్ ప్రసాద్, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మయాంక్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న సాంకేతిక పరిణామాలు, కొత్త సవాళ్లకు అనుగుణంగా దేశ విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని పంకజ్ అగర్వాల్, మయాంక్ తివారీ వివరించారు. సదస్సు లక్ష్యాలను ఘన్‌శ్యామ్ ప్రసాద్ తెలియజేశారు. విద్యుత్ రంగంలోని అన్ని విభాగాల్లో ఏఐ వినియోగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సీఈఏ ఇప్పటికే 54 మంది ఏఐ ఔత్సాహికులు, ప్రచార రాయబారులతో బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యుత్ సంస్థలు కూడా ప్రత్యేక ఏఐ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**ఆరు ప్రధాన అంశాలపై చర్చలు**

తొలిరోజు సంప్రదాయ విద్యుదుత్పత్తి సామర్థ్యం పెంపు, నియంత్రణ సంస్కరణలు, పునరుత్పాదక విద్యుత్ అనుసంధానం, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ, ట్రాన్స్‌మిషన్--గ్రిడ్ స్థిరత్వం, రూఫ్‌టాప్ సోలార్--మైక్రోగ్రిడ్‌లు--మినీగ్రిడ్‌లలో ఏఐ వినియోగం అనే ఆరు అంశాలపై సమాంతర సాంకేతిక సమావేశాలు నిర్వహించారు.

సంప్రదాయ విద్యుత్ కేంద్రాల్లో ఇంధన వినియోగ సామర్థ్యం, దహన ప్రక్రియ మెరుగుదల, పరికరాల లోపాలను ముందుగానే గుర్తించడం, ఉద్గారాల పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలించారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో హెచ్చుతగ్గులకు అనుగుణంగా సంప్రదాయ కేంద్రాలను సౌకర్యవంతంగా నిర్వహించడంలో ఏఐ పాత్రపై చర్చించారు.

నియంత్రణ వ్యవస్థల్లో విద్యుత్ చార్జీల ప్రతిపాదనలు, ఆదాయ అవసరాల పరిశీలన, సమర్పించిన వివరాల ధ్రువీకరణ, నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏఐను ఉపయోగించే అవకాశాలను ప్రస్తావించారు. అయితే ఏఐ మానవ పర్యవేక్షణలో నిర్ణయాలకు సహాయక సాధనంగా పనిచేయాలని, చట్టబద్ధ నిర్ణయాధికారం, నిష్పాక్షిక ప్రక్రియలు, నియంత్రణ సంస్థల జవాబుదారీతనాన్ని భర్తీ చేయకూడదని చర్చల్లో స్పష్టం చేశారు.

నమ్మకమైన సరఫరా.. మెరుగైన వినియోగదారుల సేవలు పునరుత్పాదక విద్యుదుత్పత్తి, డిమాండ్‌ను ముందస్తుగా అంచనా వేయడం, విద్యుత్ నిల్వ వ్యవస్థల సమర్థ వినియోగం, నెట్‌వర్క్‌లో రద్దీ నిర్వహణ, వర్చువల్ పవర్ ప్లాంట్ల ద్వారా వివిధ వనరులను సమన్వయం చేయడంపై చర్చించారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ నెట్‌వర్క్, పరికరాల సమాచారం ఆధారంగా పంపిణీ వ్యవస్థలను మెరుగుపరిచే అవకాశాలను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్లలో లోపాలను ముందుగానే గుర్తించడం, విద్యుత్ అంతరాయాల గుర్తింపు, లోపాలున్న ప్రాంతాలను నిర్ధారించడం, నష్టాల విశ్లేషణ, బిల్లింగ్, వినియోగదారుల సేవలు వంటి విభాగాల్లో ఏఐ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలో డ్రోన్లతో తనిఖీలు, కంప్యూటర్ విజన్, డిజిటల్ ట్విన్స్, గ్రిడ్ స్థిరత్వం, విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ సన్నద్ధతపైనా చర్చలు సాగాయి.

రూఫ్‌టాప్ సోలార్‌కు అనువైన భవనాల గుర్తింపు, అవసరమైన సామర్థ్యం నిర్ధారణ, మైక్రోగ్రిడ్‌ల స్వయంచాలక నిర్వహణ, బ్యాటరీలు, విద్యుత్ వాహనాలు, వినియోగ అవసరాలను సమన్వయం చేసే విధానాలను పరిశీలించారు.

విశ్వసనీయ సమాచారం, సైబర్ భద్రత కీలకం

విడివిడిగా నిర్వహించే సాంకేతిక ప్రదర్శనల నుంచి ఆచరణలో అమలు చేయగల ప్రాధాన్య కార్యక్రమాల దిశగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని చర్చల్లో ప్రస్తావించారు. ఇందుకు విశ్వసనీయ సమాచారం, వ్యవస్థల మధ్య అనుసంధానం, సైబర్ భద్రత, తగిన రక్షణ చర్యలు, సిబ్బంది నైపుణ్యాభివృద్ధి, ఫలితాలను కొలిచే సూచికలు అవసరమని పేర్కొన్నారు.

ప్రారంభ సమావేశంలో సీఈఏ 'విద్యుత్ ద్వార్' పోర్టల్‌ను ప్రారంభించడంతోపాటు 'ట్రాన్స్‌మిషన్ ప్లానింగ్ క్రైటీరియా--2026' మాన్యువల్‌ను విడుదల చేశారు. విశిష్ట సేవలందించిన సీఈఏ ఉద్యోగులకు పురస్కారాలను ప్రదానం చేశారు. సమర్థమైన విద్యుత్ సరఫరా, నమ్మకమైన గ్రిడ్ వ్యవస్థలు, మెరుగైన సేవలు, సురక్షిత డిజిటలీకరణ లక్ష్యంగా ఏఐ వినియోగానికి సమన్వయ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సదస్సు చర్చలు దోహదపడనున్నాయి.

# 13 హోటళ్లు, క్యాంటీన్లలో తనిఖీలు నిర్వహించిన టీజీ సేఫ్ అధికారులు కుళ్లిపోయిన చికెన్ హైదరాబాద్ నగరంలో నాలుగు హోటళ్ళకు లైసెన్స్ రద్దు.

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

హైదరాబాద్ నగరంలో ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా టీజీ సేఫ్ అధికారులు అపరిశుభ్రత, బొద్దింకలు, ఈగలు, ఎలుకల సంచారాన్ని గుర్తించిన అధికారులు 13 హోటళ్లలో తనిఖీ నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు చేసిన తనిఖీల్లో అనేక హోటళ్ళలోని కిచెన్‌లు అపరిశుభ్రంగా ఉన్నట్టు గుర్తించారు. మరికొన్ని హోటళ్లలో కుళ్లిపోయిన చికెన్, మటన్ వంటివి గుర్తించి, నాలుగు హోటళ్ళ లైసెన్సులు రద్దు చేశారు. మొత్తం 13 సంస్థల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. అనేక హోటళ్లలోని కిచెన్‌లు అపరిశుభ్రంగా ఉండటం, బొద్దింకలు, ఈగలు, ఎలుకలు సంచారాన్ని అధికారులు గుర్తించారు. దీంతో నాలుగు హోటళ్ళలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు రద్దు చేసి వెంటనే కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీచేశారు. లైసెన్సులు రద్దు చేసిన హోటళ్లలో చిక్కడపల్లిలోని ఎన్ఆర్ నందని సధా, వెంగళరావు రావు నగర్ యూనివర్శల్ రెస్టారెంట్, అమీర్‌పేటలోని హర్ష డీలక్స్ మెస్ తదితరులు ఉన్నాయి. ఆహార కల్తీ



అనుమానంతో 16 నమూనాలు సేకరించారు. అపరిశుభ్ర వంట గదులు, ఆహార వ్యర్థాలు, నిల్వ ఉన్న నీటిని అధికారులు గుర్తించారు. అలాగే, సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న పద్మశ్రీ క్యాంటీన్‌ను మూసివేయాలని ఆదేశాలు జారీచేశారు.

అలాగే, జూబ్లీహిల్స్‌లోని అబ్బల్యూట్ బార్బెక్యూకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసు జారీచేశారు. అలాగే, మరో ఏడు సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారని సమాచారం.

# హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా హైదరాబాద్ లో హియ్య స్పేస్ మండి రెస్టారెంట్ గ్రాండ్ లాంచ్

హైదరాబాద్ నగర వాసులకు రుచితో పాటు సరికొత్త వాతావరణంలో హియ్య స్పేస్ మండి రెస్టారెంట్ గ్రాండ్ లాంచ్ గ్రాండ్ ఓపెనింగ్ జరిగింది. టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల చేతుల మీదుగా హియ్య వారి ఐదవ బ్రాంచ్ గా హియ్య స్పేస్ మండి రెస్టారెంట్ హైదరాబాద్ లోని అమీర్ పేట్ లో ఘనంగా ప్రారంభం అయింది. పిల్లలు, పెద్దలతో పాటు అందరిని ఆకర్షించే అద్భుతమైన వాతావరణంతో ఈ రెస్టారెంట్ అందరిని ఆకర్షిస్తుంది. నింగిని తలపించే రెస్టారెంట్ చూడగానే ఆకర్షిస్తోంది.

ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. హియ్య స్పేస్ మండి రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈవెంట్ కు ఆహ్వానించిన గౌతమి చౌదరి, గౌతమ్, విక్రంత్ లకు ధన్యవాదములు తెలిపారు. హైదరాబాద్ అంటేనే అనేక రకాల రుచులకు అడ్రస్ అని చెప్పారు. అలాంటిది హియాస్పేస్ మండితో మరొక కొత్త రుచి హైదరాబాద్ ఫుడ్ లిస్టులో ఆడ్ అయింది అన్నారు. గౌతమి చౌదరి తో మాట్లాడినప్పుడు ఫ్రెండ్స్ గా మొదలైన వీరి జర్నీ ఎలా విజయవంతంగా ముందుకు దూసుకెళ్తుందో తెలిసింది అన్నారు. ఇలా బ్రాంచెస్ పెంచుకుంటూ పోతూ ఆహార ప్రియులకు మంచి రుచులను అందించాలని కోరారు. రెస్టారెంట్ వాతావరణం చాలా ఆకట్టుకుందని, ఫ్యామిలీతో ఇక్కడికి వస్తే ప్రపంచాన్ని మర్చిపోవచ్చు అనే అంతలా చాలా ఆహ్లాదకరంగా ఉంది అని పేర్కొన్నారు. హియ్య స్పేస్ మండిలో ప్రత్యేకత వెజ్ మండి అని చెప్పారు. ఇక్కడ గుత్తొంకాయ మండి చాలా ఫేమస్ అని కచ్చితంగా ట్రై చేయాల్సిందే అంటూ తెలిపారు.










గౌతమి చౌదరి మాట్లాడుతూ.. హియ్య స్పేస్ మండి ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియా మిత్రులకు, సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కు ధన్యవాదాలు తెలిపారు. బ్యూటిఫుల్ హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా తమ ఐదవ బ్రాంచ్ హియ్య స్పేస్ మండి లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మల్టిపుల్ థీమ్స్ తో వస్తున్న మమ్మల్ని ఎంత ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే హైదరాబాదులో ఫారెస్ట్ థీమ్, డైనోసార్ థీమ్ చూసాము ఇప్పుడు కొత్తగా స్పేస్ థీమ్ తో వస్తున్నాము. ఐదు సంవత్సరాల నుంచి 95 సంవత్సరాల వరకు ఉన్న చాలామందికి స్పేస్ ఫాంటసీ ఉంటుంది. అలాంటి వారి కోసమే ఈ కొత్త డిజైన్ తో సరికొత్త రుచులను అందిస్తున్నామని తెలిపారు. అలాగే ఇక్కడ తయారుచేసే వెజ్ మండిని చాలా జాగ్రత్తగా, శుభ్రంగా చేస్తామని తెలిపారు. నాన్ వెజ్ కి సంబంధించి ఏ ఒక్క ఐటెం కూడా ఇందులో కలపకుండా జాగ్రత్త పాటిస్తున్నట్టు వెల్లడించారు. ఇక క్రాబ్ బండి కూడా చాలా బాగుందని, ఆహార ప్రియులకు మరింత నచ్చుతుందని వివరించారు. ఈనెల 22న మరొక కొత్త బ్రాంచ్ ఓపెన్ అవుతుందని అన్ని బ్రాంచ్ లను ఆదరించినట్టుగానే ఆ బ్రాంచ్ కూడా ప్రజల ఆదరణ దక్కుతుందని తెలిపారు.

గౌతమ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటేనే క్రియేటివిటీ అని అందుకే సరికొత్త థీమ్స్ తో హైదరాబాదులో హియ్య మండి బ్రాంచ్ లను ప్రారంభం చేస్తున్నట్టు తెలిపారు. ఈరోజు శ్రీలీల చేతుల మీదుగా ఈ మండి ప్రారంభం కావడం మా అదృష్టమని, కచ్చితంగా మా ఫుడ్ మీకు మరింత నచ్చుతుందని తెలిపారు. హియ్య స్పేస్ మండి ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియా మిత్రులకు, సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కు ధన్యవాదాలు తెలిపారు. భోజన ప్రియులు కచ్చితంగా అమీర్పేటలో ఉన్న హియ్య స్పేస్ మండిని ఒక్కసారి సందర్శించి రుచి చూడాలని కోరారు. విక్రాంత్ మాట్లాడుతూ.. మండి అంటే కేవలం చికెన్, మటన్ మాత్రమే కాదు ఫిష్, క్రాబ్ ఇష్టపడే వారికి మా మండిని మరింత ప్రత్యేకత అని పేర్కొన్నారు. అలాగే శాకాహారుల కోసం గుత్తొంకాయ మండిని స్టార్ట్ చేసినట్టు వెల్లడించారు. చిన్న పెద్ద అందరికీ నచ్చేలా మంచి వాతావరణంలో హియ్య స్పేస్ మండిని లాంచ్ చేయడం.. అది హీరోయిన్ శ్రీ లీల చేతుల మీదుగా లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసిన కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులు

**గుంటూరు , పెన్ పవర్,అక్టోబర్ 14:**

గుంటూరు జిల్లా చినకాకానిలో ఉన్న సామూహిక జీవ వైద్య వ్యర్థాల శుద్ధి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి ఎస్. శ్రీశరవణన్, అటవీ సేవల అధికారి, ప్రధాన పర్యావరణ ఇంజనీర్ ఎం. రాజశేఖర్‌తో కలిసి తనిఖీ చేశారు. కేంద్రం నిర్వహణ తీరును, పర్యావరణ నిబంధనల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సంస్థల నుంచి సేకరించే వైద్య వ్యర్థాల సేకరణ, రవాణా, శుద్ధి, తుది పారవేతకు సంబంధించిన వ్యవస్థలను పరిశీలించారు. వ్యర్థాలను దహనం చేసే యంత్రాలు, ఆవిరి ద్వారా క్రిమిరహితం చేసే యంత్రాలు, ఇతర కాలుష్య నియంత్రణ వ్యవస్థల పనితీరును సమీక్షించారు. వివిధ వైద్య సంస్థల నుంచి సేకరిస్తున్న వ్యర్థాల పరిమాణం, శుద్ధికి సంబంధించిన రికార్డులు, యంత్రాల నిర్వహణ, పర్యావరణ ప్రమాణాల అమలు, జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2016 పాటింపు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన మార్గదర్శకాల అమలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకులకు సభ్య కార్యదర్శి పలు సూచనలు చేశారు. మండలి జారీ చేసిన అనుమతుల్లో పేర్కొన్న అన్ని షరతులను







తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. వ్యర్థాల శుద్ధి యంత్రాలు, కాలుష్య నియంత్రణ వ్యవస్థలు నిరంతరంసమర్థవంతంగాపనిచేసేలా నిర్వహించాలని సూచించారు.వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేయడం, సేకరించడం, రవాణా చేయడం, శుద్ధి చేయడం, సురక్షితంగా పారవేయడం వంటి ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. కేంద్రానికి వ్యర్థాలను పంపించే అన్ని వైద్య సంస్థల నుంచి స్వీకరించిన వ్యర్థాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని, రవాణా నుంచి తుది పారవేత వరకు వ్యర్థాలను గుర్తించే పర్యవేక్షణ వ్యవస్థనుపటిష్టంగాఅమలుచేయాలని సూచించారు. వైద్యవ్యర్థాలసురక్షిత నిర్వహణ ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ రక్షణకు ఎంతో కీలకమని కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది. రాష్ట్రంలోని సామూహిక జీవ వైద్య వ్యర్థాల శుద్ధి కేంద్రాలన్నీ సంబంధితనిబంధనలు,మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. నిబంధనల అమలు ద్వారా పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పునరుద్ఘాటించింది.

# ఆయుర్వేద పరిశోధనలకు ప్రోత్సాహంగా 'స్పార్క్ 5.0' సీసీఆర్ఏఎస్ ఆయుర్‌శోధ్--2026 రెండో సర్క్యులర్ విడుదల

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ఆయుర్వేదంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు కేంద్ర ఆయుర్వేద శాస్త్ర పరిశోధన మండలి (సీసీఆర్ఏఎస్) చేపట్టిన 'స్పార్క్ 5.0', 'ఆయుర్‌శోధ్--2026' రెండో సర్క్యులర్‌ను జాతీయ భారతీయ వైద్య విధానాల కమిషన్ (ఎన్‌సీఐఎస్ఎం) చైర్‌పర్సన్ ప్రొఫెసర్ మనీషా కొఠేకర్ బుధవారం ఆవిష్కరించారు. ఆయుర్వేదవిద్యార్థుల్లో పరిశోధనాసక్తిని పెంపొందించడం, నాణ్యమైన పరిశోధనలు, శాస్త్రీయ సమాచార ప్రదర్శన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల లక్ష్యం.

**300 మందికి రూ.50 వేల చొప్పున విద్యార్థి ఉపకార వేతనం**

2026--27 విద్యాసంవత్సరానికి నిర్వహిస్తున్న 'స్టూడెంట్‌షిప్ ప్రోగ్రామ్ ఫర్ ఆయుర్వేద రీసెర్చ్ కెన్' (స్పార్క్) ఐదో విడతలో మొత్తం 300 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఉపకార వేతనం అందించనున్నారు. స్వల్పకాలిక స్వతంత్ర పరిశోధన ప్రాజెక్టుల ద్వారా బీఏఎంఎస్ విద్యార్థులకు పరిశోధన పద్ధతులు,సాంకేతికతలపైఅవగాహనకల్పించనున్నారు. విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందించడంతోపాటు పరిశోధనవృత్తిగాఎంచుకునేలాప్రోత్సహించనున్నారు .ఎన్‌సీఐఎస్ఎం లేదా భారత ప్రభుత్వం గుర్తించిన కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో బీఏఎంఎస్ మూడో,



నాలుగో లేదా సంబంధిత ప్రొఫెషనల్ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులు. అక్టోబర్ 15న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానుండగా, దరఖాస్తుల సమర్పణకు నవంబర్ 15 చివరి తేదీగా నిర్ణయించారు.

**మూడు విభాగాల్లో పరిశోధనలకు గుర్తింపు**

'సీసీఆర్ఏఎస్ ఆయుర్‌శోధ్' ద్వారా ఆయుర్వేద పరిశోధనల్లో ప్రతిభ కనబరిచిన వారికి మూడు విభాగాల్లో జాతీయ స్థాయి గుర్తింపు అందించనున్నారు. 'సీసీఆర్ఏఎస్--ప్రబోధ్ 3ఎంటీ' కింద పరిశోధనాంశాన్ని మూడు నిమిషాల్లో వివరించే థీసిస్ ప్రదర్శనలను ప్రోత్సహిస్తారు. 'సీసీఆర్ఏఎస్--ప్రకాశ్' ద్వారా మౌలిక పరిశోధనల ఆధారంగా వెలువడిన ప్రచురణల్లో శాస్త్రీయ ప్రతిభను గుర్తిస్తారు. 'సీసీఆర్ఏఎస్--నవోన్మేష' కింద వినూత్న నమూనాలు, సరికొత్త పరిష్కారాలు, ప్రక్రియల్లో ఆవిష్కరణలు, పరిశోధన పద్ధతుల్లో పరివర్తనాత్మక కృషికి గుర్తింపు ఇస్తారు.

శ్రీ ధూతపాపేశ్వర్ లిమిటెడ్ ప్రాయోజిత నగదు బహుమతులతోపాటు పురస్కారాల వివరాలను రెండో సర్క్యులర్‌లో పొందుపరిచారు. ఆయుర్‌శోధ్ తుది పోటీలు డిసెంబర్ 11న నిర్వహించనున్నారు.

కార్యక్రమంలో సీసీఆర్ఏఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వైద్య రబినారాయణ ఆచార్య, శ్రీ ధూతపాపేశ్వర్ లిమిటెడ్ ఎండీ, సీఈవో డాక్టర్ రంజిత్ పురాణిక్, ఎన్‌సీఐఎస్ఎం వివిధ బోర్డుల అధ్యక్షులు, దేశవ్యాప్తంగా ఉన్న సీసీఆర్ఏఎస్ సంస్థల అధిపతులు పాల్గొన్నారు.

## ఈశాన్యంలో బ్యాంకింగ్ సేవల విస్తరణ వేగవంతం చేయాలి

### రైతులు, చిన్న పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాలు పెంచాలి: సుకాంత మజుందార్

**ఐజ్వాల్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ఈశాన్య రాష్ట్రాల్లో ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు బ్యాంకింగ్‌సేవలనువిస్తరించి,రుణాల లభ్యతను మెరుగుపరచాలని కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, విద్యాశాఖల సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ పిలుపునిచ్చారు. బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మిజోరం విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 13న నిర్వహించిన 'నార్త్ ఈస్ట్ బ్యాంకర్స్ కాన్‌క్లేవ్--3.0'లో ఆయన ప్రసంగించారు.

ఈశాన్య ప్రాంతంలో ఆర్థిక సేవల విస్తరణలో పురోగతి సాధించినట్లు మంత్రి తెలిపారు. కొత్తగా 131 బ్యాంకు శాఖలు, 126 ఏటీఎంలను ఏర్పాటు చేశామన్నారు. గుర్తించిన 9,479 గ్రామాల్లో 6,905 గ్రామాలకు బ్యాంకు శాఖ లేదా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఇది సుమారు 73 శాతానికి సమానమని పేర్కొన్నారు.

**స్థానిక పొదుపులు స్థానిక పెట్టుబడులుగా మారాలి**

ఈశాన్య రాష్ట్రాల్లో రుణాలు--డిపాజిట్ల నిష్పత్తిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్, అసోం రాష్ట్రాలు జాతీయ నిష్పత్తి 79.5 శాతానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉండగా, మిజోరం సహా పలు రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రజల పొదుపులను స్థానిక పెట్టుబడులు, వ్యాపార అవకాశాలుగా మార్చేందుకు బ్యాంకులు కృషి చేయాలని సూచించారు.

ప్రతి బ్యాంకుకు ప్రత్యేక రుణ లక్ష్యాలు నిర్దేశించి, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల ద్వారా క్రమం తప్పకుండా సమీక్షించాలని కోరారు. విశ్వసనీయ భూ రికార్డులు అందుబాటులో ఉంచడం, అర్హమైన కరెంట్, సేవింగ్స్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయడం, పీఎం స్వనిధి పథకంలో భాగస్వామ్యాన్ని పెంచడం అవసరమన్నారు. రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలు, పర్యాటక వ్యాపారాల నుంచి వచ్చే ఆచరణసాధ్యమైన రుణ ప్రతిపాదనలను బ్యాంకులు చొరవతో పరిశీలించాలని సూచించారు.

**మరో 2,574 గ్రామాలకు సేవలు అందాలి**

ఇంకా 2,574 గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు చేరాల్సి ఉందని మజుందార్ తెలిపారు. వీటిలో 2,515 గ్రామాలకు ఐపీపీబీ ద్వారా, 59 గ్రామాలకు ప్రత్యక్ష బ్యాంకు శాఖల ద్వారా సేవలు అందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు స్పష్టమైన గడువులు నిర్దేశించుకుని ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

అనువైన భవనాలు, అన్ని కాలాల్లో రాకపోకలకు అనుకూలమైన రహదారులు, వీసాట్ లేదా ఫైబర్ అనుసంధానం లేకపోవడం ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. సేవలు ప్రారంభించాల్సిన ప్రతి ప్రాంతానికి సంబంధించి బాధ్యతలు, గడువులను ప్రధాన కార్యదర్శులు నిర్దేశించాలని సూచించారు. ఏర్పాట్లు పూర్తయిన ప్రాంతాల్లో బ్యాంకులు వెంటనే సేవలు




ప్రారంభించాలని, పూర్తిస్థాయి శాఖలు ఏర్పాటు చేయలేని చోట బ్యాంకింగ్ ప్రతినిధులు, బీసీ సఖీలను నియమించాలని కోరారు.

**బ్యాంకు శాఖల ఏర్పాటుకు జనాభా ప్రమాణం తగ్గింపు**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో 2024 డిసెంబర్‌లో అగర్తలాలో జరిగిన రెండో బ్యాంకర్ల సదస్సులో ఆరు అంశాలతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి గుర్తుచేశారు. బ్యాంకు శాఖలు, ఏటీఎంల పెంపు, బ్యాంకింగ్ సేవలు లేని గ్రామాలకు సేవల విస్తరణ, తక్కువ శాఖలు ఉన్న జిల్లాలపై దృష్టి, ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల సవరణ, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ సేవలను అందరికీ చేరువ చేయడం ఈ ప్రణాళికలో ప్రధాన అంశాలన్నారు.

దేశవ్యాప్తంగా బ్యాంకు శాఖ ఏర్పాటుకు జనాభా ప్రమాణం 3,000 ఉండగా, ఈశాన్య ప్రాంతంలో గ్రామాల సమూహం ప్రాతిపదికన దానిని 2,000కు తగ్గించినట్లు తెలిపారు. ప్రాంతీయ బ్యాంకింగ్ లోటుపాట్ల పరిష్కారానికి తొలి సదస్సును 2023 ఏప్రిల్‌లో న్యూఢిల్లీలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయం, పర్యాటకం, వ్యాపారాలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ఈశాన్య ప్రాంతానికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు, పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారులు ఈ అవకాశాలను వినియోగించుకునేందుకు సులభంగా, అందుబాటు వ్యయంతో రుణాలు లభించాలని స్పష్టం చేశారు. సదస్సులో బ్యాంకింగ్ మౌలిక వసతులు, చిన్న పరిశ్రమలు--మహిళా పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ రుణాలు, మౌలిక సదుపాయాలకు నిధుల సమీకరణపై నాలుగు ప్రత్యేక చర్చలు నిర్వహించారు.

ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం విధానపరమైన అడ్డంకులను తొలగిస్తూ బ్యాంకింగ్ కార్యాచరణ పురోగతిని పర్యవేక్షిస్తోందని మంత్రి తెలిపారు. ఈశాన్య ప్రాంత అభివృద్ధికి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, కేంద్ర సంస్థలు స్పష్టమైన బాధ్యతలు, నిర్దిష్ట గడువులతో పనిచేస్తే మిజోరం సహా ఈశాన్య ప్రాంతమంతటా ఉపాధి అవకాశాలు, జీవనోపాధులు మెరుగుపడి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## పరిశుభ్రత, పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### మైనారిటీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచారం--6.0

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

కార్యాలయాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, పెండింగ్ అంశాలను తగ్గించడం, రికార్డుల నిర్వహణను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రచారం--6.0 చేపట్టింది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు మంత్రిత్వ శాఖతోపాటు అనుబంధ సంస్థల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా తొలగించడం, కార్యాలయ స్థలాన్ని సమర్థంగా వినియోగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తోంది.

ప్రచారంలో భాగంగా కార్యాలయాలను శుభ్రపరచడంతోపాటు అనవసర వస్తువులను తొలగిస్తున్నారు. కాలం చెల్లిన, వినియోగానికి పనికిరాని వస్తువులు, తుక్కును గుర్తించి తొలగించడం ద్వారా అందుబాటులోకి వచ్చే స్థలాన్ని ఉపయోగకరమైన కార్యకలాపాలకు వినియోగించేలా చర్యలు చేపడుతున్నారు. పచ్చదనం, ఆరోగ్యకరమైన పరిసరాలను ప్రోత్సహించేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

**ఈ--వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం**

కాలం చెల్లిన ఎలక్ట్రానిక్, విద్యుత్ పరికరాలను గుర్తించడం, వేరు చేయడం, సేకరించడం, అధీకృత మార్గాల ద్వారా తొలగించేందుకు క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటున్నారు. నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా ఈ--వ్యర్థాలను నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.



అధికారిక రికార్డులను వాటి నిల్వ గడువులకు సంబంధించిన నిబంధనల ప్రకారం సమీక్షిస్తున్నారు. గడువు పూర్తయిన రికార్డులను నిబంధనల మేరకు తొలగించడం ద్వారా రికార్డుల నిర్వహణను మెరుగుపరచడంతోపాటు అవసరమైన సమాచారాన్ని సులభంగా పొందేలా చర్యలు చేపడుతున్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు, ఇతర అంశాలను క్రమబద్ధంగా సమీక్షించి నిర్దేశిత గడువుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఫిర్యాదుల సమర్థ పరిష్కారం, పెండింగ్ వ్యవహారాల సకాల ముగింపు ద్వారా సంస్థాగత పనితీరును మెరుగుపరచడంపై దృష్టి సారించారు.

ప్రత్యేక ప్రచారం--6.0 ద్వారా పరిశుభ్రమైన, క్రమబద్ధమైన, సమర్థమైన, పర్యావరణ బాధ్యత కలిగిన కార్యాలయ వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

## జనసేన పార్టీలోకి వంగవీటి రాధాకృష్ణ

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14 :**

దివంగత వంగవీటి మోహన రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరేందుకు జనసేన కేంద్ర కార్యాలయానికి బుధవారం సాయంత్రం వచ్చిన వంగవీటి రాధాకృష్ణ ని పవన్ కళ్యాణ్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం రాధాకృష్ణ తన అనుచరులను పవన్ కళ్యాణ్ పరిచయం చేశారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ ప్రత్యేకంగా ఫోటోలు తీయించుకున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం కలసికట్టుగా పని చేద్దామని, ప్రజాసేవలో సమష్టి గా ముందుకు వెళదామని పవన్ కళ్యాణ్ గారు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

## నకిలీ వ్యవసాయ కళాశాలలకు కళ్లెం

### త్వరలో వ్యవసాయ మండలి ఏర్పాటు: కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ప్రమాణాలు పాటించకుండా నకిలీ డిగ్రీలు జారీ చేస్తున్న ప్రైవేటు వ్యవసాయ కళాశాలలను నియంత్రించేందుకుకఠినచర్యలు తీసుకుంటామని కేంద్రవ్యవసాయ,రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. వ్యవసాయ విద్యలో నాణ్యత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు త్వరలో వ్యవసాయ మండలిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఢిల్లీలోని పూసాలో బుధవారం నిర్వహించినఅగ్రివిజన్ 10వ జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు.వ్యవసాయ విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమనిచౌహాన్ పేర్కొన్నారు. విద్యాసంస్థలు కేవలం ఫీజులు వసూలు చేసి డిగ్రీలు అందించే వ్యాపారకేంద్రాలుగామారడాన్నిఅనుమతించబోమ న్నారు. యువత సమయం, శ్రమ, డబ్బు వెచ్చించి అభ్యసిస్తున్న బీఎస్సీ వ్యవసాయం, ఎమ్మెస్సీ వ్యవసాయం వంటి విద్యార్హతలు వృథా కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. నాణ్యమైన విద్య ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడంతోపాటు వ్యవసాయ రంగానికి వారి సేవలు ఉపయోగపడేలా చూడాలన్నారు.

**ప్రపంచానికి ఆహార భాండాగారంగా భారత్**

ఒకప్పుడు పీఎల్--480 కార్యక్రమం కింద ఆహార ధాన్యాల దిగుమతులపై ఆధారపడిన భారత్, నేడు రైతుల కృషి, ఆధునిక విధానాలతో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య దేశంలో మొత్తం వ్యవసాయ



ఉత్పత్తి 49 శాతం పెరిగిందన్నారు. బియ్యం ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్ ప్రపంచంలో మొదటి స్థానంలో, గోధుమ ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు.

ఉత్పత్తిని పెంచడమే కాకుండా శాస్త్రీయ నిల్వలు, సమర్థ నిర్వహణ, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతుల విస్తరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల జీవనోపాధిని మరింత మెరుగుపరుస్తూ, రానున్న సంవత్సరాల్లో భారత్‌తనఆహారఅవసరాలనుతీర్చుకోవడంతోపాటు ప్రపంచానికి ఆహార భాండాగారంగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**మీ ఆలోచనలను కార్యాచరణగా మారుస్తాం**

వ్యవసాయ విధానాల రూపకల్పనలో విద్యార్థులు, నిపుణులు, రైతు సంఘాల సూచనలు కీలకమని చౌహాన్ అన్నారు. సదస్సులో విస్తృతంగా చర్చించి వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడే ఆచరణాత్మక సిఫార్సులను అందించాలని కోరారు. "మీరు మేధోమథనం చేసి ఆలోచనల అమృతాన్ని అందించండి.. వాటిని దేశ ప్రయోజనాల కోసం అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది" అని పేర్కొన్నారు.

సదస్సుతీర్మానాల ఆధారంగా సమగ్ర కార్యాచరణ రూపొందించేందుకు 15 రోజుల నుంచి నెల రోజుల్లోపుప్రతినిధులతోమరోసారిసమావేశమవు తానని తెలిపారు. రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామన్నారు.

**చిన్న రైతులకు సమీకృత వ్యవసాయమే దారి**

దేశంలో సగటు భూకమతం కేవలం 0.96 హెక్టార్లు ఉన్న నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు వ్యవసాయ వైవిధ్యీకరణ అవసరమని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం సాగుతోపాటు పండ్లు, కూరగాయలు, ఔషధ మొక్కల పెంపకం, పశుపోషణ, చేపల పెంపకం, తేనెటీగల పెంపకం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం ద్వారా ఒకే పంటపై ఆధారపడటాన్ని తగ్గించి, రైతు కుటుంబాలకు బహుళ ఆదాయ వనరులు కల్పించవచ్చన్నారు.

వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగాన్ని విస్తరించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు సాంకేతికతను జోడించడం ద్వారా ఉత్పాదకతను పెంచి రైతుల జీవనోపాధిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అగ్రివిజన్ పదేళ్ల ప్రస్థానాన్ని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ టెలికాం ప్రమాణాల రూపకల్పనలో భారత్ కీలక పాత్ర

### టీఈసీ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ప్రపంచ టెలికమ్యూనికేషన్ ప్రమాణాల రూపకల్పనలోభారత్‌పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్ (టీఈసీ) ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం--2026 నిర్వహించారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలోని టెలికమ్యూనికేషన్ల విభాగం పరిధిలో పనిచేస్తున్న టీఈసీ, న్యూఢిల్లీలోని తన కార్యాలయ మానక్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ అధికారులు పాల్గొన్నారు.టెలికాం ప్రమాణాల రూపకల్పన, దేశీయ సాంకేతిక స్వావలంబన సాధన, అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థలకు తోడ్పాటు అందించడంలోటీఈసీ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులుపేర్కొన్నారుఅంతర్జాతీయటెలికమ్యూనికేషన్ యూనియన్‌కు చెందిన ప్రమాణీకరణ విభాగం (ఐటీయూ--టీ) కార్యకలాపాల్లో భారత్ చురుగ్గా భాగస్వామ్యం అవుతోందని తెలిపారు.

**596 ప్రమాణాలు.. 5,400కు పైగా ధ్రువపత్రాలు**

టెలికమ్యూనికేషన్లప్రమాణాలప్రకటన,అనుగుణత అంచనా, ధ్రువీకరణకు సంబంధించిన 2025 నిబంధనల ప్రకారం టీఈసీ ప్రమాణాలను



రూపొందించడంతోపాటు అనుగుణత అంచనా సంస్థలకు (సీఏబీలు) గుర్తింపు ఇచ్చి, ధ్రువపత్రాలను జారీ చేస్తోంది. వివిధ సాంకేతిక విభాగాల్లో అవసరమైన నిబంధనలు, సాధారణ అవసరాలు, పరీక్షా మార్గదర్శకాలు, ప్రమాణ పత్రాలతో కలిపి ఇప్పటివరకు 596 ప్రమాణాలను విడుదల చేసింది. 82 అనుగుణత అంచనా సంస్థలను నియమించడంతోపాటు 5,400కు పైగా ధ్రువపత్రాలను జారీ చేసింది.

ఈ సందర్భంగా టీఈసీ సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, అధిపతి సయ్యద్ తౌసీఫ్ అబ్బాస్ మాట్లాడుతూ, వివిధ ఐటీయూ--టీ అధ్యయన బృందాల్లో కీలక నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తూ అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న టీఈసీ అధికారుల కృషిని ప్రశంసించారు.

టీఈసీ రూపొందిస్తున్న పటిష్ఠమైన జాతీయ ప్రమాణాలు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటంతోపాటు నెట్‌వర్క్ భద్రత, వివిధ వ్యవస్థలు పరస్పరం అనుసంధానమై పనిచేసే సామర్థ్యం, సేవల నాణ్యతను నిర్ధారిస్తున్నాయని పేర్కొన్నారు. భారత డిజిటల్ వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఇవి దోహదపడుతున్నాయని తెలిపారు.

## మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌లోకి 29 మంది లెఫ్టినెంట్లు

### ఢిల్లీ ఆర్మీ ఆసుపత్రిలో ఘనంగా నియామక వేడుక

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఆర్మీ ఆసుపత్రి (రీసెర్చ్ అండ్ రెఫరల్) నర్సింగ్ కళాశాలకు చెందిన తొమ్మిదో బ్యాచ్‌లోని 29 మంది నర్సింగ్ క్యాడెట్లు మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌లో లెఫ్టినెంట్లుగా నియమితులయ్యారు. బుధవారం ఆర్మీ ఆసుపత్రిలో నిర్వహించిన నియామక వేడుకలో ఆసుపత్రి కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అవినాశ్ దాస్ పరేడ్‌ను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ, విద్యాపరమైన విజయాలు సాధించి సత్కారాలు అందుకున్న క్యాడెట్లను అభినందించారు. నూతన నర్సింగ్ అధికారులు



సైనికసిబ్బందికి,వారికుటుంబాలకుఆదర్శప్రాయమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ విలువలు, సంస్కృతి, ఘనమైన సంప్రదాయాలను కాపాడుతూ విధులు నిర్వర్తించాలని సూచించారు. దేశానికి 101 సంవత్సరాలుగా అంకితభావం, కరుణ, నిస్వార్థ సేవలు అందిస్తున్న మిలిటరీ నర్సింగ్ సర్వీస్‌ను ప్రశంసించారు.నూతన అధికారులు నాలుగేళ్ల కఠోర శిక్షణ, సమగ్ర విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. లెఫ్టినెంట్ హోదా స్వీకరించిన అనంతరం వృత్తిపరమైన అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సేవకే ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

వేడుకలో సీనియర్ సైనిక అధికారులు, నర్సింగ్ అధికారులు, అధ్యాపకులు, నూతన అధికారుల తల్లిదండ్రులు, బంధువులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పెద్దాపురం నియోజకవర్గం ప్రాధాన్యత

### రూ. 3.50 కోట్లతో సామర్లకోట పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

పెద్దాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు.మంగళవారం పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట పట్టణంలో రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వారు భూమిపూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. సామర్లకోట మున్సిపల్ కమిషనర్ కనకారావు ఆధ్వర్యంలో యానాదుల కాలనీ, పల్లిపేట, పెన్షన్ వీధి, సదాశివ కాలనీ, భాస్కర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నూతన పార్కుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ పెద్దాపురం



నియోజకవర్గంలోఅభివృద్ధిపనులునిరంతరాయంగా కొనసాగుతున్నాయని, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్కుల నిర్మాణంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ఆహ్లాదకరమైన ప్రజావసరాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



సామర్లకోట టౌన్ ప్రెసిడెంట్ దొమ్మేటి శ్రీనివాస్, సమన్వయ కర్త మంచెం సాయి బాబు, వార్డు ఇంచార్జి మడగల శ్యామ్ కుమార్, తుమ్మల ప్రసాద్, మొటూరి నగేష్, కమిరెడ్డి సాయి నాయుడు, అత్తిలి కృష్ణ, దేశెట్టి శ్రీను, గంగిరెడ్డి కృష్ణమూర్తి, లాయర్ శ్రీను, వేగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..





గురువారం, అక్టోబర్,15, 2026
www.trinetnews.com


## రవీంద్రభారతిలో ఐదవ రోజు 'అట్ల బతుకమ్మ' వేడుకలు

## తెలంగాణ మహిళల జీవన విధానాన్ని ప్రతిబింబించేదే బతుకమ్మ : డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి







**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 14 :**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా రవీంద్రభారతిలో ఐదవ రోజు అట్ల బతుకమ్మ అత్యంత వైభవంగా సాగాయి. ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు, కళాకారులు పాల్గొని వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ, సాంప్రదాయ పాటలతో ఆడిపాడారు. కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు సంతోషంగా, ఐక్యతతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానానికి, సాంస్కృతిక వైభవానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ప్రకృతిని, దైవాన్ని ఒక్కటిగా చూసే ఈ ఆచారం మన సమాజానికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అట్లు (దోసెలు) నైవేద్యంగా సమర్పించే ఐదవ రోజు సంబరాల్లో మహిళలతో పాటు చిన్నారులు, వివిధ రంగాలకు చెందిన కళాకారులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధల మధ్య వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**విజయవాడ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, దుర్గగుడి చైర్మన్ బొర్రా గాంధీ తదితరులు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఆలయ మర్యాదల ప్రకారం రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య రాష్ట్రపతికి ఆశీర్వచనం అందించారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు రాష్ట్రపతికి వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీ కనకదుర్గమ్మ లడ్డూ ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని రాష్ట్రపతికి అందజేశారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలు పూర్తయిన అనంతరం ద్రౌపది ముర్ము ఇంద్రకీలాద్రి నుంచి తన కాన్వాయ్‌లో బయలుదేరారు.

## తిరుమలలో భారతీయ కళా వైభవం.. హంస వాహన సేవలో 443 మంది కళాకారుల ప్రదర్శనలు





**తిరుమల,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన హంస వాహన సేవ సందర్భంగా భారతీయ సంప్రదాయ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతీయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలతో సాంస్కృతిక వైభవాన్ని చాటారు.
అందుబాటులో ఉన్న టీటీడీ సమాచారం ప్రకారం, 10 రాష్ట్రాలకు చెందిన 16 కళాబృందాల్లోని 443 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సచివాలయ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి నేతృత్వంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా పూలను పూజించే గొప్ప సాంప్రదాయం మన తెలంగాణలో ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యంత కీలక పాత్ర వహించే సచివాలయ ఉద్యోగులు

ఈ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు అనంతరం సచివాలయ మహిళా ఉద్యోగులు అధికారులు తమ కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" బయోపిక్ మరో శంకరాభరణం అవుతుంది - సూపర్ స్టార్ రజనీకాంత్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

తన అమృత గాత్రంతో ప్రపంచవ్యాప్తంగా శ్రోతలను దశాబ్దాల పాటు ఉర్రూతలూగించిన సంగీత సామ్రాజ్ఞి, గాయని భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవిత చరిత్రను "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" సినిమాగా నిర్మిస్తున్నారు విజనరీ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీ వాస్. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఎంఎస్ సుబ్బులక్ష్మిగా నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

ఈ సెప్టెంబర్ లో లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ చేతుల మీదుగా "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" సినిమా ప్రారంభోత్సవం జరుపుకుంది. తాజాగా ఈ సినిమాకు మరో లెజెండ్, సూపర్ స్టార్ రజనీకాంత్ ఆశీస్సులు లభించాయి. "భారతరత్న ఎంఎస్



సుబ్బులక్ష్మి"సినిమా తెరకెక్కడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ సినిమా మరో శంకరాభరణం అవుతుందని రజనీకాంత్ రీసెంట్ గా జరిగిన



జైలర్ 2 సినిమా ఈవెంట్ లో చెప్పారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించడంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమాను స్క్రీన్ మీద చూసేందుకు తాను వేచి చూస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు.

## తొలి సినిమాతో ప్రశంసలు అందుకున్న ఆఫియా సయ్యద్ - 'అలియాస్ రుక్మిణి'తో మరోసారి ఆకట్టుకోనున్న ఆఫియా సయ్యద్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

'ప్రేమ్ కీటను' సినిమాతో నటిగా పరిచయమైన ఆఫియా సయ్యద్, ఇప్పుడు 'అలియాస్ రుక్మిణి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. తొలి సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆఫియా సయ్యద్, తాజాగా విడుదలైన 'అలియాస్ రుక్మిణి' ఫస్ట్ గ్లింప్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

'ప్రేమ్ కీటను' సినిమాతో వెండితెరకు పరిచయమైన ఆఫియా సయ్యద్, తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి సినిమాతోనే తనలోని నటనా ప్రతిభను చూపించిన ఆమె, ఇప్పుడు కొత్త కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'అలియాస్ రుక్మిణి' ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో ఆఫియా సయ్యద్ పాత్ర ఎలా ఉండబోతోంది? ఆమె తన నటనతో ప్రేక్షకులను ఏ విధంగా ఆకట్టుకోబోతున్నారు? అనే ఆసక్తి నెలకొంది. ఈ




సినిమా ద్వారా తనలోని మరో కోణాన్ని చూపించే అవకాశం ఆమెకు లభించింది. నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో ఆఫియా సయ్యద్ ముందుకు సాగుతున్నారు. తొలి సినిమాతో మంచి ఆరంభాన్ని అందుకున్న ఆమె, 'అలియాస్ రుక్మిణి'తో తన ప్రయాణంలో మరో ముందడుగు వేయాలని చూస్తున్నారు. మొత్తానికి 'అలియాస్ రుక్మిణి' పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతుండటంతో, ఆఫియా సయ్యద్ తదుపరి నటన ఎలా ఉండబోతోందో తెలుసుకోవాలని సినీ





ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

## ఒక్కో ప్రాంతంలో ఒక్కో ప్రత్యేకత.. భక్తి, కళలు, సంప్రదాయాల సమ్మేళనం



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 14:**

భారతదేశంలో దసరా, నవరాత్రి వేడుకలు ప్రాంతానికో ప్రత్యేకతతో నిర్వహించబడతాయి. విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయం కేంద్రంగా శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతాయి. కర్ణాటకలో మైసూరు దసరా రాజసంతో,



సాంస్కృతిక ఊరేగింపులతో ప్రసిద్ధి చెందింది. గుజరాత్‌లోగర్బా,డాండియా నృత్యాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. Incredible Indiaఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావు. సంప్రదాయ వస్త్రధారణ, హస్తకళలు, స్థానిక ఆహారాలు, సంగీతం, నృత్యాలకు కూడా ప్రోత్సాహం అందిస్తాయి. పర్యాటక రంగానికి ఊతమివ్వడంతో



పాటు చిన్న వ్యాపారులు, కళాకారులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయి.

భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ పండుగల ద్వారా ప్రజలు కలిసి జరుపుకోవడం భారతీయ సంస్కృతిలోని ఐక్యతకు నిదర్శనం. సంప్రదాయాల పరిరక్షణతో పాటు పర్యావరణహితంగా పండుగలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136